తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి:02 సంచిక :243 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 16 సోమవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



### ఢిల్లీ ఎన్నికల కోసం
# ఆప్ తుది జాబితా..
## న్యూఢిల్లీ నుంచి అరవింద్ కేజ్రీవాల్ పోటీ

**న్యూఢిల్లీ: తెలుగు వెలుగు ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితా విడుదల చేసింది.తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి మంత్రి సౌరభ్ భరద్వాజ్, బాబర్‌పూర్ నుంచి గోపాల్ రాయ్ బరిలోకి దిగుతున్నారు. శకుర్ బస్తీ నుంచి సత్యేంద్ర కుమార్ జైన్, రాజిందర్ నగర్ నుంచి దుర్గేష్ పాఠక్ పోటీ చేయనున్నారు.కాగా, తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, సన్నాహాలతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. 'బీజేపీ కనిపించదు. సీఎం ఫేస్ వ్యక్తి, బృందం, ప్రణాళిక, ఢిల్లీపై దృష్టి వారికి లేదు. వారికి ఒకే ఒక్క నినాదం ఉంది. 'కేజ్రీవాల్‌ను తొలగించండి'. ఈ ఐదేళ్లలో ఏమి చేశారో వారిని అడగండి. 'కేజ్రీవాల్‌ను మేం దుర్భాషలాడాం' అని చెబుతారు' అని విమర్శించారు.మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

-రేవంత్ సర్కారుపై కేటీఆర్ విమర్శనాస్త్రాలు
-తెలంగాణ తిరోగమనంలో వెళుతోందని ఆవేదన
-వాహన అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు తగ్గాయని వెల్లడి
-ప్రజల ఆర్థిక పరిస్థితి బాగాలేకనే ఈ పరిస్థితి ఏర్పడిందని వివరణ
-బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



## పాలన గాలికొదిలేసి కక్షసాధింపు చర్యలకు దిగితే ఫలితాలు
# ఇలాగే ఉంటాయి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రేవంత్ రెడ్డి సర్కారుపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తెలంగాణ తిరోగమనం దిశగా పయనిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికి వదిలేసి కక్షసాధింపు చర్యలకే అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంటే ఫలితాలు ఇలా కాక ఇంకెలా ఉంటాయని విమర్శించారు."తెలంగాణ పదేళ్ల పాటు కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించింది. కానీ అనుభవరాహిత్యం, అసమర్థత, అవినీతి కలగలసిన రేవంత్ రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం తిరోగమనం చెందుతోంది.రాష్ట్ర ఆర్థిక వృద్ధికి రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి, వారి ఆర్థిక పరిస్థితి బాగుంటే బైకులు, కార్లు, ఇతర భారీ వాహనాల అమ్మకాలు, వాటి రిజిస్ట్రేషన్లు పెరిగి వృద్ధికి సంకేతాలుగా నిలుస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయి. ఆదాయం తిరోమగనంలో ఉంది.తెలంగాణ పొరుగునే ఉన్న ఐదు రాష్ట్రాలు 2024లో రవాణా శాఖ ఆదాయంలో 8 నుంచి 32 శాతం వృద్ధిని నమోదు చేశాయి. తెలంగాణ మాత్రం 2023 కంటే తక్కువ వృద్ధిని నమోదు చేసింది. రాష్ట్రంలోని విఫల ప్రభుత్వ పనితీరుకు ఇదే నిదర్శనం" అని కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ మేరకు ఓ పత్రికలో వచ్చిన వాహన అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల గణాంకాల క్లిప్పింగ్ ను కూడా పంచుకున్నారు.

# మంత్రివర్గ విస్తరణ లేనట్టే!

## మంత్రివర్గ విస్తరణ మీద ఆశలు పెట్టుకున్న వారికి మళ్లీ నిరాశే మిగిలింది.

## ఢిల్లీ పర్యటనకు 28వసారి వెళ్లిన రేవంత్‌రెడ్డి ఉత్త చేతులతోనే తిరిగొచ్చారు.



### సీఎం రేవంత్‌కు దొరకని రాహుల్ అపాయింట్‌మెంట్

**హైదరాబాద్, డిసెంబర్ 14 (తెలుగు వెలుగు):**

మంత్రివర్గ విస్తరణ మీద ఆశలు పెట్టుకున్న వారికి మళ్లీ నిరాశే మిగిలింది. ఢిల్లీ పర్యటనకు 28వసారి వెళ్లిన రేవంత్‌రెడ్డి ఉత్త చేతులతోనే తిరిగొచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం 3 రోజుల పాటు ఢిల్లీలో ఉన్నారు. కానీ రాహుల్ అపాయింట్‌మెంట్ తిరస్కరించగా ఏఐసీసీ పెద్దలు కనీసం మొహం చూసేందుకు ఇష్టపడలేదని గాంధీభవన్‌లో చర్చ జరుగుతున్నది. సీఎం కంటే ముందు ఢిల్లీ వెళ్లిన ఇద్దరు మంత్రులో రాహుల్‌తో భేటీ అయ్యారు. రేవంత్ పాలన వైఫల్యాలపై చెప్పినట్టు తెలుస్తున్నది. కేంద్ర మంత్రులతో రేవంత్ భేటీ సమయంలోనే ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదుకు గవర్నర్ అనుమతించారనే ప్రచారం చర్చనీయాంశంగా మారింది.



## రేవంత్ సర్కారు ఆదేశాలను ధిక్కరించి..
## ఉద్యమ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు కవిత భూమిపూజ

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారు జారీ చేసిన గెజిట్‌ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి వచ్చిన కవితకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్‌లు జారీ చేసినా ఉద్యమ తెలంగాణ తల్లినే తాము ప్రతిష్టించుకుంటామని తేల్చిచెప్పారు.

వివరాలు 2లో



### ఫలితాలు రానప్పుడు మాత్రమే..
## ఈవీఎంలను ప్రశ్నించడం తప్పు:
### ఒమర్ అబ్దుల్లా

శ్రీనగర్:**తెలుగు వెలుగు ప్రతినిధి**

జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రానప్పుడు మాత్రమే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ (ఈవీఎం)పై ప్రశ్నించడం తప్పని అన్నారు. ఓటింగ్ యంత్రాంగంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదని సూచించారు. ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్న 'ఇండియా' బ్లాక్ పార్టీలకు తన వ్యాఖ్యలతో షాక్ ఇచ్చారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్‌కు డిమాండ్

వివరాలు 2లో

## పాట ఉన్నంత కాలం
# గద్దర్ సజీవంగా ఉంటరు : హరీశ్‌రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో గద్దర్ రచనల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడుతూ.. గద్దర్ అన్నది అర్ధ శతాబ్దపు పోరాటమన్నారు. పదవులకోసం ఆశ పడకుండా తన తండ్రి పోరాటాన్ని, చరిత్రను రేపటి భావి తరానికి అందించడానికి మంచి ప్రయత్నాన్ని సూర్యం తీసుకున్నారని అభినందించారు. దశాబ్దాల్లో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నారన్నారు. విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత ఉద్యమం ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించారన్నారు. మలిదశ ఉద్యమంలో గద్దర్ అన్నను కలిసే అదృష్టం కలిగిందని.. వంద ఉపన్యాసాల సారం గద్దరన్న ఒక్క పాట ద్వారా చెబుతారన్నారు.చాలా సామాన్య పదాలతో ప్రజల హృదయాలల్లోకి చేరే విధంగా గద్దరన్న పాటలు ఉంటాయన్నారు. గద్దరన్న భౌతికంగా మన మధ్య లేకపోయిన పాట ఉన్నన్ని రోజులు గద్దరన్న సజీవంగానే ఉంటారని.. పొడుస్తున్న పొద్దుమీద పాట తెలంగాణ ఉద్యమాన్ని, సమాజాన్ని ఉర్రుతలూగించి ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు. 2008లో తెలంగాణ కోసం రాజీనామా చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎంపీలపై తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి అభ్యర్థులను పెట్టాలని నిర్ణయిస్తే అది తప్పని వాదించిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి, కేసీఆర్‌కు అండగా గద్దర్ నిలబడ్డారన్నారు. తూప్రాన్‌లో నీళ్లులేవు, హల్దీ వాగులో నుంచి వాటిక చెరువుకి లిఫ్ట్ పెట్టాలని గద్దర్ కోరితే ఎనిమిది నెలల్లోనే పూర్తి చేసి.. ఆయనతోనే ప్రారంభించామన్నారు. తెలంగాణ వచ్చాక జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని గద్దర్ లేఖ రాస్తే వారికి వెంటనే ఒక్క సంతకంతో జీతాలు కేసీఆర్ పెంచారని.. అది గద్దర్‌కు కేసీఆర్ ఇచ్చిన గౌరవమన్నారు. సిద్దిపేటలో గద్దరన్న విగ్రహం పెట్టడం మాకు చాలా గౌరవమని.. పెట్టించే బాధ్యత నాది అంటూ హామీ ఇచ్చారు.గద్దరన్న జీవిత చరిత్ర పైన ఒక డాక్యుమెంటరీ తీస్తే తాను సహకారం అందిస్తానన్నారు. స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్లు అవుతున్నా ఇంకా సమాజంలో అసమానతలు ఉన్నాయన్నారు. అవి చెరిపేయాలంటే గద్దరన్న ఆలోచలు ముందుకు తీసుకోవాలన్నారు. ఎప్పటి వరకైతే ప్రభుత్వం ప్రజల ఆలోచలను తీసుకవెళ్లదో, అణిచివేత్త ఉంటదో అక్కడ ప్రభుత్వ అవార్డులకు అర్థం లేదనే మాట ఆ రోజు గద్దర్ చెప్పారని.. నేడు నందిని సిధారెడ్డి తిరస్కరించి చూపించారన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణ తల్లి చేతిలో బతుమ్మను మాయం చేసిన రేవంత్ రెడ్డి అవార్డు ఇస్తే తృణప్రాయంగా తిరస్కరించిన నందిని సిధారెడ్డి అని.. ఆయన మన సిద్దిపేట బిడ్డ కావడం నిజంగా గర్వకారణమన్నారు. త్వరలోనే గద్దర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఒక భారీ బహిరంగ సభను సిద్దిపేటలో నిర్వహించుకుందామన్నారు.



తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## బొమ్మ కాదు.. జలం, జీవం, జన బంధం

వరంగల్ జిల్లా పాలంపేటలోని రామప్ప ఆలయానికి పోయినోళ్లకు మద్దెల దరువేస్తున్న ఆటగత్తెలు.. తీరొక్క భంగిమలలో నృత్యం చేస్తున్న లాస్య శిల్ప సౌందర్యం దర్శనమిస్తుంది. పేరణీ నాట్య మదనికలత్రిభంగి నర్తన విన్యాసాలు చేస్తాయి. ప్రతి శిల్పమూ ముక్కులు చెక్కిన వలె కనిపిస్తాయి. ఇది శతాబ్దాల నాటి సాంస్కృతిక, అస్తిత్వ విధ్వంసానికి ప్రతిరూపం. ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీ పంపిన మాలిక్ కాఫర్ అనే సేనాధిపతి కాకతీయ సాంస్కృతిక బలకరానికి భయపడి శిల్పాల ముక్కు మొఖం చెక్కించాడని చరిత్రకారుల ఉవాచ. పేరిణీ తాండవం పరమశివుని భైరవ రూపం, తిరుగుబాటుకు సంకేతం. సాంస్కృతిక ప్రతిమలే కదా జన సమూహాలకు ఉత్ప్రేరణలు. అందుకే పాలన తన అధీనంలోకి రాగానే మాలిక్ కాఫర్ సాంస్కృతిక విధ్వంసానికి పూనుకున్నడు. రాజ్యం పరాధీనమైన ప్రతిసారి పాలకులు మొదటగా చేసే అకృత్యం స్కాంస్కృతిక విధ్యంసమే.

ఆంధ్ర మనస్తత్వ పాలకుల ఏలుబడిలో తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడదే జరుగుతున్నది. కేసీఆర్ ప్రశాసనం నాటి సాంస్కృతిక జ్ఞాపకాల మీద పాలకుల విధ్వంసం జరుగుతున్నది. తొలుత రాజముద్ర మీది కాకతీయ తోరణంపై కన్నుపడింది.. తర్వాత కాళేశ్వరం నీళ్ల తడి తప్పింది.. ఇప్పుడు తెలంగాణ తల్లి రూపమే మారింది. స్వరాష్ట్ర ఆకాంక్ష సిద్ధించిన వేళ సాంస్కృతిక ఔషర్యం, వారసత్వ సారస్వం, మట్టి మనుషుల కర్షణ శౌర్యం మేళవింపుతో రూపం పోసుకున్న అపురూప శిల్పం.. తెలంగా ణ తల్లి విగ్రహం.

ఇప్పుడిక చారిత్రక, సాంస్కృతిక ఆనవాళ్లను తవ్వుకోవాల్సిన సమయం వచ్చింది. తెలంగాణ అస్తిత్వం ఇప్పటిదేం కాదు. రాతియుగం నుంచే తెలంగాణ ఉనికి ఉన్నది. జన జీవనంలో బతుక మ్మ ఉన్నది. బౌద్ధ గ్రంథాలు త్రిపీటకాలను అనుసరించి షోడశ మహా జనపదాల కాలంలో దక్షిణాదిలోని ఏకైక జనపదం అస్సక (అస్మక) రాజ్యమే తెలంగాణ. పోధన్ (నేటి బోధన్) దీని రాజధాని. కాలక్రమంలో అస్సక రాజ్యం మగధ లో విలీనమైంది. ఆ తర్వాత నందరాజులు, ఆ పిదప మౌర్యులు అఖండ భరత ఖండాన్ని పాలించారు. అట్లా భరతమాత శిరస్సు మీద సహజ సిద్ధ కిరీటం పొదిగింది. ఆ వారసత్వ కిరీటమే తెలంగాణ తల్లికి సంక్రమించింది.

కాలగమనంలో దక్షిణాదిలోని మగధ రాజ్యం అంతరించి కళ్యాణి చాళుక్య రాజ్యం అవతరించింది. దీన్ని తైలపుడు అనే రాజు పరిపాలించేవారు. తైలపుడు మరణించాక అతని కొడుకు సత్యాస్రాయుడు రాజపీఠాన్ని అధిష్ఠించాడు. చోళ దేశపు యువరాజు రాజేంద్ర చోళుడు మన సత్యాస్రాయుని మీద యుద్ధం చేసి గెలిచారు. తన విజయానికి గుర్తుగా వేములవాడ రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి, అక్కడి బృహదమ్మ (పార్వతి) సమేత శివయ్యను వేరు చేస్తూ భారీ శివలింగాన్ని పెకిలించి తన తండ్రికి బహుమతిగా తీసుకువెళ్లా డు. బృహదమ్మ నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకు చాళుక్య రాజ్య ప్రజలు పూలను మేరు పర్వతంగా పేర్చి, బృహదమ్మ పక్కనపెట్టి తమ దుఃఖాన్ని, నిరసనను చోళులకు తెలియజేస్తూ బతుకమ్మ ఆడింద్రు. అట్లా బృహదమ్మ నామ రూపాంతరమే బతుకమ్మ.

అరువై ఏండ్ల పరాయి పాలనలో ఉన్న తెలంగాణ.. తను కోల్పోయిన స్వతంత్ర రాజకీయ అస్తిత్వాన్ని తిరిగి పొందాలనుకున్నది. తన ప్రత్యేక భాషా సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకోవాలనుకున్నది. రాజ్యాధికారంతోనే వనరుల దోపిడిని అంతం చేయవచ్చని, సాం స్కృతిక వలసీకరణను నిలువరించవచ్చని, ప్రత్యేక భాషా సాంస్కృతిక అస్తిత్వాన్ని తిరిగి నిలబెట్టుకోవచ్చని భావించింది. ఈ క్రమంలోనే తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష చిగురించింది. జనకాంక్షకు ఊపిరులూదింది కేసీఆర్. ఆయన కొట్లాటకు తగ్గట్టు ప్రజ్ఞాపరులు తమ సృజనాత్మకతను వెలికితీసి, ఉద్యమం కోసం అద్భుతమైన ప్రతీకలను అందించారు. గోరటి వెంకన్న లాంటి సృజనకారులు పాటకు ప్రాణం పోస్తే.. రసమయి బాలకిషన్ గజ్జెకట్టి ధూంధాం ఆడిండు. వనపట్ల సుబ్బయ్య లాంటి కవులు కవితలకు రూపం ఇస్తే.. జూలూరు గౌరీశంకర్ లాంటి వాళ్లు పుస్తక ప్రదర్శన విప్లవాన్ని సమాజానికి పరిచయం చేశారు. ఇట్లా ఎవరికి వారు గా బుద్ధిజీవులు ఉద్యమంలో కేసీఆర్‌కు తోడు నిలిచింద్రు. కొట్లాట ఫలించి అరువై ఏండ్ల కల కండ్ల ముందు కదలాడింది.వజ్ర కిరీటాన్ని, బంగారు నగలను వలుచుకొని ఉత్తి జొన్న కంకి ని చేతుల పెట్టి నిలబెట్టిన మూస ప్రతిమ, భవిష్యత్తు తెలంగాణ దుస్థితికి అద్దం పట్టింది. కాంగ్రెస్ పాలకులు దిగిపోయే నాటికి.. వనరులన్నీ దోచుకోబడిన తెలంగాణ తల్లి తన బిడ్డలకు మొండిచెయ్యి చూపిస్తున్న పేదరాలి నిశానిలా నిలబడ్డట్టున్నది.పసిగుడ్డు తెలంగాణకు అడుగులు నేర్పటానికి ప్రజలు, పాలకులు ప్రేరణ పొందటానికి అమ్మ ఆదరణ కావాలనుకున్నరు. చిత్రకారులు తమ దివ్య దృష్టితో అమ్మకు విశిష్ట రూపం ఇస్తే.. ఆ తల్లికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన కర్మాచార్యులు కేసీఆరే. నిజానికి ఉద్యమ కాలంలోనే జన సంస్కృతి.. వారసత్వం.. ఆశలు.. ఆకాంక్షలు.. అనుభూతులు.. ఉద్వేగాల ప్రతిబింబంతో అమ్మ రూపం పోసుకున్నది. తెలంగాణ అస్తిత్వమంతా ఆ తల్లి విగ్రహంలోనే ఉన్నది. ధిక్కారం, జలం, జీవం, జన బంధాలకు ప్రతీకగా బతుకమ్మ పట్టుకున్నది. పాలమూరు, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల ప్రాతినిధ్యంతో గద్వాల, పోచంపల్లి, సిరిసిల్ల చేనేతను గుర్తుచేస్తూ జరీ అంచు చీర కట్టుకున్నది.నిజామాబాద్, వరంగల్ జిల్లాల ప్రాశస్తిని గుర్తుచేసుకుంటూ స్వర్ణకారుల జీవితాల్లో మెరుగులు దిద్దే ఆకాంక్షతో బంగారు నగలు, వడ్డాణం, ఖమ్మం జిల్లా నుంచి వెండి మట్టెలు పెట్టుకున్నది. వ్యవ సాయ సాంస్కృతిక చిహ్నాలుగా మెదక్, ఆదిలాబాద్, రంగారెడ్డి మెట్ట పంటల ప్రసిద్ధి మక్కజొన్న కంకులు. భరతమాత ముద్దుబిడ్డ వారసత్వంగా కిరీటం, ఆ కిరీటంలో నల్లమల అడవుల్లో దొరికిన కోహినూర్ వజ్రం, నెత్తి మీద నిండైన కేశ సంపద, మోము మీద పది జిల్లాల పారవశ్యపు జీవకళ ఉట్టిపడేలా ప్రాణం పోశారు. కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ.. ప్రజా ఆకాంక్షకు అనుగుణంగా తన స్వరూపం మార్చుకుంటూ అమ్మ ముఖంలోని జీవకళ తీరుగా పదేండ్లలో బంగారు తెలంగాణగా అవతరించింది.తెలంగాణ తల్లికి సృజనకారులు దైవరూపం దిద్దినట్టుగానే తెలంగాణ రూపురేఖలను కేసీఆర్ తీర్చిదిద్దారు. ఒక్కొక్క రంగాన్ని బొమ్మరిల్లు తీరుగా అల్లుకుంటూ వచ్చారు. ముందుగా మిషన్ కాకతీయ పథకం తెచ్చి చెరువులను తోడితే 15.05 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి, పల్లె జనజీవనానికి భరోసా దొరికింది.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి, పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్‌లోకి తీసుకువచ్చి చెరువులకు నీళ్లు వదిలి.. 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తే.. రైతాం గం ముఖం వెలిగింది. ధాన్యం దిగుబడి 5 రెట్లు పెరిగింది. ఆ భరోసాతో రైతులు అప్పులు కట్టుకున్నరు. ఇక అనుబంధరంగాల మీద దృష్టిపెట్టి గొర్రెల పథకం, చేప పిల్లల పంపిణీ, పాడి బర్రెల పంపిణీ, కులవృత్తుల పునర్నిర్మాణంతో గ్రామీణ ఆర్థిక పరిపుష్టి, పల్లె ప్రజలకు పోషక విలువలతో కూడిన ఆహారభద్రతకు దారి చూపించారు. ఇది ప్రపంచబ్యాంకు నిపుణులకు సైతం అందని వ్యూహరచన. దేశంలో మరే ముఖ్యమంత్రి సాధించని ఘనత. 10.15 లక్షల టన్నుల మాంసం, 42.43 లక్షల టన్నుల చేపలు, ఏటా 60.53 లక్షల టన్నుల పాలు, 1,680 కోట్ల కోడిగుడ్ల ఉత్పత్తి వచ్చింది.జనం తినేకాడికి తిన్నరు, మిగిలింది అమ్ముకున్నరు. బలమైన మంచి తిండి అందుబాటులోకి రావటంతో జనం మొఖం మీద ఇంత జీవతెంపు వచ్చింది. రూ.లక్ష ఉన్న తలసరి ఆదాయాన్ని కేసీఆర్ రూ.3.5 లక్షలకు పెంచారు. తెలంగాణ వచ్చిన రోజుల్లో 1,000 యూనిట్లు కూడా లేని తలసరి విద్యుత్తు వినియోగం కొలత పెట్టి కొలిచినట్టు 2,200 యూనిట్లకు పెరిగింది. ఇంకో పది, పదిహేనేండ్లు రైతుబంధు, 24 గంట ల ఉచిత కరెంటు ఇచ్చి ఉంటే ఎక్కడివాళ్లు అక్కడ బాగుపడుదురు. రైతు తన సొంత పెట్టుబడితోని ఎవుసం చేసుకునే రోజులు కండ్లముందు సాక్షాత్కరించేవి. కేసీఆర్ కోరుకున్న బంగారు తెలంగాణ కూడా ఇదే. ఆ తల్లి సాక్షి గా రైతును రాజుగా చేసి చూడాలని కలలుగన్నడు. కానీ, మన దరిద్రం నెత్తిమీద కూసున్నది. యుద్ధం చేసే వీరుని చేతుల కత్తి గుంజి శక్తివైకల్యుల చేతుల పెట్టినం. ఇప్పుడు అనుభవిస్తున్నాం.

## రేవంత్ సర్కారు ఆదేశాలను ధిక్కరించి..
## ఉద్యమ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు కవిత భూమిపూజ

మొదటి పేజీ తరువాయి

కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తిని ఇచ్చిందని.. ధైర్యాన్ని నింపిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తామని తెలిపారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని గ్రామ గ్రామాన ఎండగడుతామని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని ప్రకటించారు.సారంగాపూర్‌లోని కస్తూర్బా పాఠశాలను కవిత సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో ముచ్చటించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కస్తూర్బా పాఠశాలలకు పెంచిన డైట్‌చార్జీలను ప్రభుత్వం వర్తింపజేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నారన్నారు. పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా విద్యార్థినులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని, ఈ విషయంపై రాజీ పడవద్దని ప్రభుత్వానికి సూచించారు. సర్వశిక్ష అభియాన్ పథకం కింద పనిచేస్తున్న వారితో పాటు కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను రెగ్యులరైజ్ చేస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని స్థానికులు కోరారని, దాంతో అప్పటి సీఎం కేసీఆర్ జూనియర్ కాలేజీని మంజూరు చేశారని, త్వరలో అది ప్రారంభమవుతుందని చెప్పారు. కేసీఆర్ ఏ లక్ష్యంతో అయితే గురుకుల పాఠశాలల పెట్టారో ఆ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవరించిందని, దానికి ప్రతిచర్యగా బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్ల ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం, నూతన డైట్ మెనూను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

### సంజయ్ పార్టీ మారినా ప్రజలు కేసీఆర్‌తోనే..

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై విలేకరులు అడిగిన కవిత స్పందించారు. సంజయ్ పార్టీ మారినా కూడా ప్రజలు కేసీఆర్‌తో బీఆర్ఎస్ పార్టీతో ఉన్నారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వచ్చి జగిత్యాలలో ప్రచారం చేసినా కూడా బీఆర్ఎస్ అభ్యర్థి అయిన సంజయ్ కుమార్‌ను ప్రజలు గెలిపించారని, అంటే ఇది సంజయ్ వ్యక్తిగత గెలుపు కాదని, కేసీఆర్ గెలుపుగా చూడాలని సూచించారు. నాయకులు పార్టీ మారినంత మాత్రానా బీఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని, బీఆర్ఎస్ కార్యకర్తలు పటిష్టంగా ఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గులాబీ జెండాను ఎగరేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లులపై సందిగ్ధత...
## లిస్టు నుంచి తొలగింపు!

**లోక్‌సభ బిజినెస్ అజెండాలో కనిపించని బిల్లులు**

**మోదీ సర్కారు ఊహించని నిర్ణయం**

**ప్రస్తుత సమావేశాలకు మరో నాలుగు రోజులే సమయం**

తెలుగు వెలుగు ప్రతినిధి



ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభలో సోమవారం (డిసెంబర్ 16) ఈ బిల్లులను ప్రవేశపెట్టబోతున్నట్టు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా వెనక్కి తగ్గింది. లోక్‌సభ సోమవారం బిజినెస్ అజెండా నుంచి వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులను తొలగించింది. ఈ మేరకు అప్‌డేట్ చేసిన లిస్టులో ఈ బిల్లులు కనిపించడం లేదు. దీంతో ఈ బిల్లులు చట్టసభల ముందుకు రావడంపై సందిగ్ధత నెలకొంది. కాగా, ఈ బిల్లులను కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ సోమవారం సభలో ప్రవేశపెడతారని ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది. ఆ మేరకు లిస్టులో కూడా చేర్చింది. అవగాహన కోసం ఎంపీలకు బిల్లుల కాపీలను సైతం పంపిణీ చేసింది. అంతలోనే ఈ పరిణామం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.ఈ బిల్లులను తిరిగి ఎప్పుడు సభలో ప్రవేశపెడతారనే విషయంపై కూడా ఎలాంటి సమాచారం లేదు. డిసెంబర్ 20తో ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగియనున్నాయి. సోమవారాన్ని మినహాయిస్తే మరో నాలుగు రోజులే మిగిలి ఉంటాయి. మరి ఈ సెషన్‌లోనే సభ ముందుకు బిల్లులను తీసుకొస్తారా... లేదా? అనేది తెలియాల్సి ఉంది.

## దుబాయ్ లో స్పెషల్ టీ.. ఖరీదు జస్ట్ రూ.1.14 లక్షలే

**వెండి కప్పులో బంగారం పూతతో గోల్డ్ కడక్ చాయ్**

**టీ తాగాక కప్పు తీసుకెళ్లవచ్చంటున్న యాజమాన్యం**

**దుబాయ్ లో భారత సంతతి వ్యాపారవేత్త రెస్టారెంట్ లో ఆఫర్**

**కప్పు టీ ఖరీదు మహా అంటే పదిహేను రూపాయలు..**

తెలుగు వెలుగు ప్రతినిధి



అదే కాస్త ఖరీదైన రెస్టారెంట్ లో వందో రెండొందలో ఉంటుంది. స్టార్ హోటళ్లలో వేలల్లో ఉంటుందేమో కానీ దుబాయ్ లో మాత్రం కప్పు టీ రూ.1.14 లక్షలు.. అవును అక్షరాలా లక్షా పద్నాలుగు వేల రూపాయలు మాత్రమేనట. ఇంత ఖరీదా.. టీని బంగారంతో తయారుచేస్తున్నారా ఏంటి అనుకుంటున్నారా..? నిజమే బంగారంతోనే తయారుచేస్తున్నారు. స్వచ్ఛమైన వెండితో తయారుచేసిన కప్పులో బంగారు పూత (24 క్యారట్ బంగారంతో టాపింగ్) తో ఈ టీని స్పెషల్ గా సర్వ్ చేస్తారు. ఒక్కో సిప్ లో వేడివేడి చాయ్ తో పాటు బంగారాన్ని తాగేయొచ్చు.టీ తాగాక కప్పును అక్కడే వదిలేయకుండా ఎంచక్కా ఇంటికి తెచ్చేసుకోవచ్చు. దుబాయ్ లోని బోహో కేఫ్ ఈ గోల్డ్ కడక్ చాయ్ ని సర్వ్ చేస్తోంది. భారత సంతతికి చెందిన సుచేత శర్మ ఈ కేఫ్ ను నడిపిస్తున్నారు. తమ కస్టమర్ల కోసం, వారి హోదాకు తగ్గట్లుగా స్పెషల్ గా ఈ టీని సర్వ్ చేస్తున్నామని సుచేత చెప్పారు. ఈ టీ తో పాటు గోల్డ్ సావనీర్ కాఫీ (రూ.1.09 లక్షలు) కూడా తమ కేఫ్ లో అందుబాటులో ఉందని వివరించారు. కాగా, బోహో కేఫ్ లో సర్వ్ చేసే ఈ స్పెషల్ టీని ఓ ఫుడ్ వ్లాగర్ వీడియో తీసి యూట్యూబ్ లో పెట్టారు. దీంతో ఆ వీడియో వైరల్ గా మారింది.

### ఫలితాలు రానప్పుడు మాత్రమే..
## ఈవీఎంలను ప్రశ్నించడం తప్పు

మొదటి పేజీ తరువాయి

చేస్తున్న ప్రతిపక్ష కూటమిలో భాగమైన ఒమర్ అబ్దుల్లా పీటీఐ వార్తా సంస్థకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఓటింగ్ పద్ధతిని ప్రశ్నించడంలో 'స్థిరంగా' ఉండాలని తెలిపారు. గెలిచినప్పుడు ఒక విధంగా, ఓడినప్పుడు మరో విధంగా మాట్లాడకూడదని హితవు పలికారు.కాగా, ఫలితాలు అంచనాలకు అందనప్పుడు మాత్రమే ఈవీఎంలను ప్రశ్నించడం తప్పు అని కాంగ్రెస్‌కు ఒమర్ అబ్దుల్లా చురక వేశారు. 'అవే ఈవీఎంలతో మీరు (కాంగ్రెస్) వంద మందికి పైగా పార్లమెంటు సభ్యులను పొందారు. మీ పార్టీ విజయంగా దానిని సెలబ్రేట్ చేసుకున్నారు. కొన్ని నెలల తర్వాత ఆశించిన విధంగా ఫలితాలు రానప్పుడు ఈవీఎంలకు వ్యతిరేకంగా మాట్లాడకూడదు. ఓటింగ్ యంత్రాంగంపై నమ్మకం లేని పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయకూడదు' అని అన్నారు.మరోవైపు ఓటర్లు ఒకసారి ఎన్నుకుంటారని, మరోసారి ఎన్నుకోరని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. దీనికి తానే ఉదాహరణ అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిన తాను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచినట్లు చెప్పారు. అయితే తాను ఎప్పుడూ కూడా ఈవీఎంలను నిందించలేదని అన్నారు.

## భార్యతో కలిసి ఆప్‌లో చేరిన.. బీజేపీ నేత రమేష్ పెహల్వాన్

న్యూఢిల్లీ: తెలుగు వెలుగు ప్రతినిధి



బీజేపీ నేత రమేష్ పెహల్వాన్ తన భార్య కుసుమలతతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో ఆదివారం చేరారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు ఆప్‌లో చేరారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు పోటీలో ఉన్నారు.కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితాను ఆప్ ఆదివారం విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది.మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబానికి అల్లు అర్జున్ కోటి రూపాయలు ఇవ్వాలి: మంద కృష్ణ

**పుష్ప-2 ప్రీమియర్స్ వేళ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట**

**రేవతి అనే మహిళ మృతి... ఆమె కుమారుడికి తీవ్ర గాయాలు**

**కిమ్స్ లో చికిత్స పొందుతున్న బాలుడ్ని పరామర్శించిన మంద కృష్ణ**

తెలుగు వెలుగు ప్రతినిధి



పుష్ప-2 ప్రీమియర్స్ సమయంలో హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందడం, ఆమె కుమారుడు శ్రీతేజ విషమ పరిస్థితుల్లో చికిత్స పొందుతుండడం తెలిసిందే.ఈ క్రమంలో నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజను పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతోనూ, కిమ్స్ ఆసుపత్రి డాక్టర్లతోనూ మంద కృష్ణ మాట్లాడారు. బాలుడికి అందుతున్న చికిత్స వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా, మంద కృష్ణ స్పందిస్తూ... బాధిత కుటుంబానికి అల్లు అర్జున్ రూ.1 కోటి ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆ బాలుడి సోదరి చదువులకు అయ్యే ఖర్చులు కూడా అల్లు అర్జున్ భరించాలని అన్నారు. మా అసోసియేషన్, ఇతర సినీ ప్రముఖులు కూడా మృతి చెందిన మహిళ కుటుంబానికి చేయూతనివ్వాలని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట నివారించడంలో విఫలమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని మంద కృష్ణ పేర్కొన్నారు.కాగా, తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న బాలుడ్ని పరామర్శించేందుకు సినీ ప్రముఖులు, నేతలు ఎవరూ రాకపోవడం బాధాకరమని అన్నారు.

### ఏ పుస్తకం చదవాలో
## అభ్యర్థి ఇష్టం

**టీజీపీఎస్సీ సిలబస్‌ను మాత్రమే ప్రకటిస్తుంది**

**జాబ్ క్యాలెండర్ జాప్యంపై అధ్యయనం**

**టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి**

హైదరాబాద్, డిసెంబర్ 14 (తెలుగు వెలుగు) :



టీజీపీఎస్సీ కేవలం సిలబస్ మాత్రమే ఇస్తుందని, ఏ పుస్తకం చదవాలన్నది అభ్యర్థుల ఇష్టమని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం స్పష్టంచేశారు. ఏ పుస్తకం ప్రామాణికమో చెప్పకూడదని తెలిపారు. జాబ్ క్యాలెండర్ జాప్యంకావడంపై అధ్యయనం చేస్తామని, ఈ అంశంపై స్పష్టత తీసుకుంటామని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఏమున్నాయో చూసి, రిజర్వేషన్ల వల్ల ఆగిందా..? లేక మరేమైన కారణాలున్నాయా..? అన్నది స్టడీ చేస్తామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కారణంగా జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం అమలుచేయడంలేదన్న వార్తలొచ్చాయి. దీంతోనే గత అక్టోబర్‌లో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలకాలేదు.జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు బుర్రా వెంకటేశం పై విధంగా స్పందించారు. 18, 19న ఢిల్లీకి వెళ్లి యూపీఎస్సీ, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలతో భేటీ కానున్నట్టు పేర్కొన్నారు. జనవరిలో రాష్ట్రప్రభుత్వంతో భేటీ అయ్యి నివేదికను అందజేస్తామని వెల్లడించారు. ఆ తర్వాత సంస్థాగత మార్పులు చేసి యూపీఎస్సీతో పోటీ పడేలా కమిషన్‌ను సిద్ధంచేస్తామని తెలిపారు.

# వైభోగంగా శ్రీ దత్త జయంతి ఉత్సవాలు...

దత్తాత్రేయుని డోలారోహణం

పలు ఆలయాల ఆధ్వర్యంలో దత్త జోలె కార్యక్రమం..

పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్...

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)



పట్టణంలో ఆదివారంనాడు దత్త జయంతిని పురస్కరించుకొని స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం. దత్తాత్రేయ మందిరం.మరియు శిరిడి సాయి సేవా సంస్థాన్. ఆధ్వర్యంలో దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించి. పట్టణంలో దత్త జోలె కార్యక్రమం ద్వారా బిక్షాటన చేశారు.స్థానిక సంగమేశ్వర మందిరంలో ఆలయ కమిటీ పూజారులు జి మోహన్రావు. బి ఎన్ శంకర్రావు. నారాయణరావుల ఆధ్వర్యంలో ఆలయంలో సామూహిక భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించి. అనంతరం ఆలయ భజన భక్త బృందం. మరియు మహిళా విభాగం ఆధ్వర్యంలో దత్త జోలె కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ హాజరై దత్త జోలె లో భిక్షాటన వేసికార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భజన కీర్తనల ద్వారా పట్టణంలో పలు వీధుల్లో ఇంటింటికి వెళ్లి బిక్షాటన చేశారు స్థానిక పురపాలక సంఘం చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ స్వగృహమున దత్తజోలె లో భక్తులకు భిక్షాటన అందజేశారు. రాత్రి ఆరు గంటలకు6. 30 నిమిషాలకు ఆలయంలో దత్తాత్రేయునికి డోలారోహణం ప్రత్యేక పూజలు నిర్వహించి. అన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భజన భక్త బృందం. కౌన్సిలర్ ఆకుల శివకుమార్. మారేపల్లి చిన్న శివకుమార్. మునిగి మల్లేశం. శ్రీనివాస్ గుప్తా, రామ్ రెడ్డి. సుధాకర్. నాగు. సుబ్రహ్మణ్యం. పరమేశ్వర్. మణికంఠ. మణిదీప్. మహిళా విభాగం శ్రీమతి లీలావతి. జయంతి . నాగ శైలజ. ఆకుల శోభ. మంజుల. పురం రజిని కృపాకర్. స్వప్న. నీరజ. శాంతా కుమారి. విజయలక్ష్మి. చంద్రకళ. కరుణ. స్రవంతి. రాధిక. తదితరులు పాల్గొన్నారు ఫోటో రైట్ అప్.1. దత్తాత్రేయ జయంతి సందర్భంగా దత్తజూల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ 2. ఫోటో. దత్త జయంతి సందర్భంగా దత్త జోలె భక్తులకు భిక్షాటన అందజేస్తున్న పురపాలక సంఘం చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్

# ఎం.ఎన్.ఆర్ గ్రూప్ 2 పరీక్ష కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్. సెల్ ఫోన్లు, లగేజీ భద్రపరచడానికి డబ్బులు వసూలు చేయొద్దు. వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇచ్చేయాలి.

సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి , డిసెంబర్ 15:-

సంగారెడ్డి ఎమ్మెన్నార్ కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో సెల్ఫోన్ డిపాజిట్, లగేజీ డిపాజిట్ ల కోసం డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థులు సెల్ఫోన్ డిపాజిట్ కొరకు 50 రూపాయలు వసూలు చేస్తున్నట్టు అదనపు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.లగేజీ సెల్ఫోన్ లు భద్రపరచడానికి ఎలాంటి రుసుములు వసూలు చేయొద్దని సిబ్బందిని, కళాశాల యజమాన్యం ను ఆదేశించారు. అభ్యర్థుల నుండి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చివేయాలని సూచించారు. గ్రూప్ టు పరీక్ష నిర్వహిస్తున్న కేంద్రాలలో సెల్ఫోన్ డిపాజిట్ కోసం ఎలాంటి డబ్బులు వసూలు చేయొద్దు అనే ఒక ప్రకటన విడుదల చేశారు.



# నిమిషం ఆలస్యం నిబంధన దానికి తోడు అధికారుల నిర్లక్ష్యం

గ్రూప్ 2 పరీక్ష రాయలేకపోయినా బాలింత మహిళ

హైదరాబాద్:డిసెంబర్ 15

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

గ్రూప్-2 అభ్యర్థులను ఒక్క నిమిషం నిబంధన కొంపముంచింది. నిమిషం నిబంధనతో కొందరు అభ్యర్థులు పరీక్షకు దూరమయ్యారు. తెలంగా ణలో ఇవాళ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభమైన సంగతి తెలిసిందే.మొదటి రోజు మొదటి పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. అయితే కొందరు అభ్యర్థు లు పరీక్షకు హాజరు కాలేక పోయారు. నిమిషం ఆలస్య మైనా పరీక్ష హాలులోకి వెళ్లవద్దని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. అయితే సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోకపోవడం తో కొందరు అభ్యర్థులు పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోయారు.ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఆలస్యం గా రావడంతో 16 మంది అభ్యర్థులు పరీక్షకు దూరమయ్యారు.ఉదయం 9.30 గంటలకే గేట్ క్లోజ్ చేశారు. ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించడంకపోవడంతో అభ్యర్థులు నిరాశతో వెనుదిరిగారు. అనుమతి నిరాకరించడంతో పలువురు కంటతడి పెట్టుకున్నారు.కొమురం భీం జిల్లాలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పీటీజి గర్ల్స్ హాస్టల్ లో గ్రూప్ 2 పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థినీ నిమిషం ఆలస్యం రావడంతో అనుమతించని సిబ్బంది. దీంతో ముగ్గురు అభ్యర్థులు పరీక్షకు దూరమయ్యారు.మంచిర్యాల జిల్లాలో శ్రీ హర్ష డిగ్రీ కాలేజ్ పరీక్ష కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యమైనందుకు ముగ్గ రు అభ్యర్థులను లోపలికి అనుమతించకుండా వెనక్కి పంపించిన అధికారులు..జనగామ జిల్లాలో ఓ బాలింత మహిళ అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్న గ్రూప్ 2 పరీక్ష వ్రాసే అవకాశాన్ని కోల్పో యింది. వివరాల్లోకి వెళ్తే....జనగామ పట్టణంలో పక్కపక్కనే రెండు పరీక్ష కేంద్రాలు ఉండటంతో పొరపాటున అరగంట ముందే మరో సెంటర్ కు వెళ్ళింది, ఓ మహిళా అభ్యర్థి..అయితే ఆమె వేరే సెంటర్ కు వెళ్లిందన్న విషయం ఇన్విజిలేటర్ ఓఎంఆర్ సీటు ఇచ్చేవరకు తెలి యదు ఆ మహిళ అభ్యర్థి సెంటర్ మారిందని, గుర్తించే సమయానికి అర్ధగంట సమయం గడిచిపోయింది, విషయం తెలుసుకున్న వెంటనే పక్కనే ఉన్న మరో పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా చేరుకున్నందుకు అధికా రులు ఆమెను పరీక్ష రాసేందుకు అనుమతించ లేదు దీంతో చేసేదేం లేక పరీక్ష కేంద్రం వద్దే కన్నీరు మున్నీరుగా విలపించింది ఆ బాలింత మహిళ ..జనగామ జిల్లా లోని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన ఐదు గురు గ్రూప్ 2 అభ్యర్థులు. నిబంధన మేరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించని అధికారులు. నిరాశతో




వెనుతిరిగి వెళ్లిన అభ్యర్థులు.వరంగల్ ఏస్ అర్ కాలేజి సెంటర్ లో గ్రూప్ 2 పరీక్ష లకు ఆలస్యంగా వచ్చిన ముగ్గురు విద్యార్థులను అధికారులు అనుమతిం చలేదు. ఆవేదన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ -2 పరీక్షా కేంద్రానికి 05 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన రాంబాబు అనే అభ్యర్థిని లోనికి అనుమతించని నిర్వాహకులు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా హాజరైన 19 మంది అభ్య ర్థులను అనుమతించని అధికారులు.ములుగు జిల్లా గ్రూప్ 2 పరీక్షకు సాధన స్కూల్ వద్దకి ఆలస్యంగా వచ్చిన ఇద్దరు అభ్యర్థులను అధికా రులు అనుమతించలేదు. గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన భవాని అనే అభ్యర్థిని కాగా, మరొకరు కన్నాయిగూడెం మండ లానికి చెందిన అభ్యర్థి. వివరాలు చెప్పకుండా వెంటనే అక్కడ నుంచి వెళ్లిన అభ్యర్థులు.సంగారెడ్డి లోని గ్రూప్ 2 పరీక్ష కేంద్రానికి 15 మంది అభ్యర్థులు వచ్చారు. లోపలికి అనుమతించని అధికారులుకోరుట్ల అరుణోదయ డిగ్రీ కళాశాల సెంటర్లో అభ్యర్థి నిమిషం లేటు రావడంతో అధికారులు అనుమతించకపోవడంతో నిరాశతో అక్కడే హాల్ టికెట్ చింపేసి వెళ్లిపోయిన అభ్యర్థి..

# శ్రీశ్రీశ్రీ మైలారం మల్లన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 15

నారాయణఖేడ్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీశ్రీశ్రీ మైలారం మల్లన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది అనంతరం వారిని గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు శంకర్ ముదిరాజ్ మరియు అనంతసాగర్ గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# పౌర్ణిమా పర్వదిన సందర్భం.. బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

అమ్మవారి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినవారు

హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్

మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి

దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో పౌర్ణిమ పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. పౌర్ణమి ప్రత్యేక పూజల సందర్భంగా అమ్మవారి భక్తులతో బగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. ఏఏఏ అమ్మవారి భక్తులకు శివకుమార్ గౌడ్ అన్నదాన కార్యక్రమం.. ఏఏఏ

అమ్మవారి దర్శనభాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి తన తల్లిదండ్రులు స్వర్గీయ జిన్నారం పెద్దగోని లింగయ్య గౌడ్ - అంజమ్మ స్మారకార్థం గూడూరు గ్రామానికి చెందిన శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ - రమాదేవి దంపతులు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.



# హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 1 పేరిట బోర్డు ల ఏర్పాటు

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 15

కరీంనగర్ నగరపాలక సంస్థ 10వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్లో రోడ్ నెంబర్ 1 పేరిట, రోడ్డుకు ఇరువైపులా బోర్డులను ఏర్పాటు చేశారు. కీ.శే. పెరుక బుచ్చి రాజయ్య పటేల్ , నరసయ్య పటేల్ దాతల సహకారంతో హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన బోర్డులను స్థానిక కార్పొరేటర్ కాసర్ల ఆనంద్ ఆదివారం రోజున ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ ఆనంద్ ను కాలనీ అసోసియేషన్ బాధ్యులు సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో 50 డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, కాలనీ అధ్యక్షులు బండ అనంతరెడ్డి, కార్యదర్శి బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, అనంతరెడ్డి, పేరుక రవీందర్ పటేల్, నరసింహారెడ్డి, బాల్ రెడ్డి, ఈశ్వరయ్య, గంప రమేష్, వీరేశం, హను మాండ్లు, లక్ష్మయ్య, లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



# మల్లన్న స్వామి జాతర మరియు కళ్యాణములో పాల్గొన్న

మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 15

నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న మల్లన్న స్వామి జాతర మరియు కళ్యాణం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మరియు రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ మరియు వారితోపాటు వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సిద్దు మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్,నాయకులు జ్ఞానేశ్వర్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఎంగేజ్ మెంట్!

**హైదరాబాద్:డిసెంబర్ 14 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

భారత బ్యాడ్మింటన్ స్టార్ క్రీడా కారిణి పీవీ సింధు త్వరలో పెళ్లి చేసుకోబో తున్న సంగతి తెలిసిందే.. తాజాగా.. తనకు కాబోయే భర్తతో ఈరోజు ఎంగేజ్ మెంట్ వేడుక ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కాబోయే వధూ వరులు పీవీ సింధు, వెంకట దత్తసాయి ఉంగ రాలు మార్చుకున్నారు. అలాగే ఇద్దరూ కలిసి కేక్ కట్ చేశారు. కాగా.. ఆ ఫోటోలను పీవీ సింధు ఈరోజు శనివారం సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫోటోను ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ ఓ ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చా రు. 'ఒకరి ప్రేమ మనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి. ఎందు కంటే ప్రేమ తనంతట తాను ఏమీ ఇవ్వదు' అంటూ హార్ట్ టచింగ్ కామెంట్స్ చేశారు. కాగా.. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు, అభిమాను లు, నెటిజన్లు ఈ జంటకు విషెస్ తెలుపుతున్నారు.పీవీ సింధు-వెంకట దత్త సాయి వివాహం ఈ నెల 22న రాజస్థాన్ లో జరగనుంది. ఉదయ్ పూర్ ప్యాలస్ లో వీరి పెళ్లి వేడుక అట్టహాసంగా జరగనుంది. అనంతరం.. డిసెంబర్ 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ పార్టీ ఏర్పాటు చేశారు. కాగా.. పెళ్లి వేడుకలు డిసెంబర్ 20 నుండి ప్రారంభం కానున్నాయి.



# 3వ మహాసభకు తీన్మార్ మల్లన్నను ఆహ్వానించిన

## టి ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 15**

జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ మహాసభలు ఈనెల 29న జరిగే సభకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని హైదరాబాద్ బోడుప్పల్ క్యూ న్యూస్ ఆఫీసులో కలిసి సభకు ఆహ్వానిస్తూ పోస్టర్ ఆవిష్కరణ చేసి వారికి శాలువాతో సన్మానించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, రాష్ట్ర నాయకులు కేతూరి రవి, అక్కెనపల్లి గణేష్, జనగామ జిల్లా అధ్యక్షురాలు ఏదునూరి లక్ష్మి,పోచంపల్లి అధ్యక్షులు అమనగంటి బాల్ రాజ్,ఉన్నారు...




# సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

## సదాశివపేట మున్సిపల్ 11వ వార్డ్ కౌన్సెలర్

## ఓదెలా రాజేశ్వరి మనిక్ రావు గారి ఆధ్వర్యంలో ఉచిత క్యాంపు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణంలో లోని 11వ వార్డ్ లోని ప్రభు మందిర్ ఆలయంలో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాంప్ నిర్వహించాడం జరిగింది ఈ యొక్క క్యాంప్ లో సుమారు 200 మంది పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిడం జరిగింది ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది... వెల్నెస్ హాస్పిటల్ లో గర్భిణీ పేషంట్లకు ఆడపిల్ల పుడితే ఒక పైసా కూడా తీసుకోకుండా ఉచితంగా డెలివరీ చేస్తున్నాము అలాగే బాబు పుడితే నార్మల్ డెలివరీ అయితే 10,000 వేల రూపాయల , సిసరిన్ ఆపరేషన్ అయితే 30,000 వేల రూపాయల ప్యాకేజీతో డెలివరీ చేస్తున్నాము వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది రోగులకు ఎక్కువ సమస్యలు ఉన్నవారికి సంగారెడ్డి లోని మా హాస్పిటల్ కి రెఫెర్ చేసి కావాల్సిన ట్రీట్మెంట్ అధిస్తాము... కార్యక్రమంలో మార్కెటింగ్ మనేజర్ శివరామకృష్ణ , డా రఫి , 11వ వార్డ్ కౌన్సలర్ ఓదెలా రాజేశ్వరి మనిక్ రావు గారు, వెంకటేష్, నర్సింలు , చితందం, మరియు హాస్పిటల్ సిబ్బంది , ఆశ , సోహిల్ , మనోజ్ , ధర్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.





# గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన

## పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**రామగుండం తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కమీషనరేట్ 66 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-%××% పరీక్ష.పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్163 %దీచీూ% (144సెక్షన్)అమలు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు: పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఆదివారం సోమవారం %ు+ూాజ% ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ -%××% పరీక్షల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ పెద్దపల్లి జోన్ పరిధిలోనీ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణం లోని %=దీఎం% స్కూల్, %ూ==% జూనియర్ కళాశాల, వేంపల్లి, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో 66 పరీక్ష కేంద్రాల వద్ద మరియు 15 రూట్స్ లలో 411 మంది సిబ్బంది మరియు అధికారులతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు కు అర్మూడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., గ్రూప్ %××% ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ -2 రవీందర్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, లక్షెట్టిపేట్ సీఐ నరేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హాజీపూర్ ఎస్ ఐ సురేష్ , తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# మానవత్వం చాటిన షాద్ నగర్ పోలీసులు

## పరీక్షకు ఆలస్యం అవుతుందని పెట్రోలింగ్ వాహనంలో

## మహిళను పరీక్షా కేంద్రానికి చేర్చిన పోలీసులు

**హైదరాబాద్:డిసెంబర్ 15 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో నేటి నుండి గ్రూప్ 2 పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి పాఠకులకు తెలిసిందే, అయితే గ్రూప్ 2 పరీక్షల సందర్భంగా అభ్యర్థులు పరీక్షల కోసం సరైన సమయంలో హాజరు కావలసి ఉంటుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో గ్రూప్ 2 పరీక్షలు రాయవలసి ఉన్న ఓ మహి ళ,అభ్యర్థి పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు కొన్ని నిమిషాలే మిగిలి ఉండడంతో ఆందో ళన చెందుతుండగా...స్థానికంగా దేవి గ్రాండ్ సమీపంలో మహిళా అభ్యర్థి ఆందోళనకు గురై కనిపించింది. అది గమనిం చిన ట్రాఫిక్ పోలీసులు విషయము అడగగా.. ఆ మహిళా అభ్యర్థి గ్రూప్ 2 పరీక్ష రాయడానికి ఆలస్యం అవుతుందని,కళాశాలకు తొందరగా వెళ్లాలని అక్కడే ఉన్న ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ ను వేడుకోవడం తో, స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ ఆయన వెంటనే పెట్రోలింగ్ వాహనంలో ఆమెను సకాలంలోనే పరీక్షా కేంద్రం వద్ద వదిలిపెట్టారు.దీంతో ఆ మహిళ అభ్యర్థి ట్రాఫిక్ పోలీసులు చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ విషయం తెలిసిన స్థానికులు కూడా పోలీసులు చేసిన సహా యానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# ఈ నెల 16 సోమవారం ప్రజావాణి రద్దు

## జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి వచ్చే సోమవారం 16 వ తేదీన రద్దు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.రేపు, ఎల్లుండి 15, 16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు ఉన్నందున ప్రజావాణి నీ తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందనీ, జిల్లాలోని దరఖాస్తుదారులు దీనిని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గ్రూప్ 2 పరీక్షలు వ్రాసే అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాల కు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.అభ్యర్థులు మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, తదితర వస్తువులు తమ వెంట తీసుకురావద్దని, పరీక్షా కేంద్రాలలో ఎలాంటి భద్రపరిచే కౌంటర్లు లేవని , పరీక్షా కేంద్రాలకు వచ్చి ఇబ్బంది పడకుండా , పరీక్షలు ప్రశాంతంగా వ్రాయాలని కోరారు.



# జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కంటి ఆపరేషన్ థియేటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది

## జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

**గద్వాల తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ నందు కంటి ఆపరేషన్ థియేటర్ ను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆధునిక కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సౌకర్యం లభించడం వల్ల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా, సమయం, ఖర్చు ఆదా అవుతుందని, కంటి సమస్యలకు సంబంధించిన సమస్యలను ఇక్కడే పరిష్కరించుకోవచని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, కంటి ఆపరేషన్ థియేటర్ ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే అత్యుత్తమ వైద్య సేవలు పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిడెంట్ వినోద్ కుమార్, ఏఈ రహీముద్దీన్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.జారీ చేయు వారు:-డిపిఆర్ఓ జోగులాంబ గద్వాల జిల్లా.



# ఏఎస్ఐ పేరుతో ఘరానా మోసం

## 60000 మోసపోయిన ప్రభుత్వ ఉద్యోగి

**మహబూబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో పనిచేస్తున్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఫోన్ చేసి నేను ఎఎస్ఐగా పనిచేస్తున్నాను అని నాకు ఎమర్జెన్సీగా 60000 కావాలని ఫోన్ పే చేయమని నేను తమరికి క్యాష్ ఇస్తాను అని నమ్మబలికి ఫోన్ లోనే ఫోన్ పే చేయించుకొని తీరా సమయానికి ఫోన్ స్విచాఫ్ చేయడంతో అసలు విషయం బయటకు వచ్చింది ఈ మోసానికి ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు మోసపోయిన సంఘటన ఆదివారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. దీంతో సదరు ఉపాధ్యాయుడు గూడూరు పోలీస్ స్టేషన్ కు వెళ్లి నాకు ఏఎస్ఐ అని చెప్పి నా వద్ద డబ్బులు ఫోన్ పే చేయించుకోవడం జరిగిందని ఎవరు అని ఏఎస్ఐ ని అడిగేసరికి ఇక్కడ ఏఎస్ఐ అలాంటి నంబర్ గల వ్యక్తులు ఎవరు లేరని చెప్పడంతో మోసపోయినట్లు నిర్ధారణ అయింది ఆ సదరు ఉపాధ్యాయుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.....

# గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

**ఆదిలాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆదివారం సోమవారం నాడు జరగనున్న గ్రూప్ 2 పరీక్షలకు అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రం లోని మావల లోని చావర అకాడమి %షఎంవ% సెకండరీ హై స్కూల్ , మహాత్మ గాంధి జ్యోతి బా పూలే పాఠశాల , భూక్తపూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లలో ఏర్పాటుచేసిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను జిల్లా పాలనాధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి , సిసి కెమెరా లను, అభ్యర్థుల హాజరు శాతం, బయోమెట్రిక్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు ఈ రోజు, రేపు (ఆదివారం , సోమవారం) రెండు రోజులు జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందనీ, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా పలు పరీక్షా కేంద్రాల ను సందర్శించి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించి, బయోమెట్రిక్, అభ్యర్థుల హాజరు శాతాన్ని, సిసి కెమెరాలను పరిశీలించారు.రాష్ట్ర పబ్లిక్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రశాంత వాతావరణం లో పరీక్షలు జరిగేలా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 10,428 మంది అభ్యర్థులకు గాను, 5,905( 56.63 శాతం ) మంది హాజరు కాగా, 4,523. (43.37 శాతం) మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం మొత్తం నాలుగు సెషన్ల లో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా పాలనాధికారి తెలిపారు.





# పాతనగరం మెట్రో కోసం రోడ్డు విస్తరణ పనులు ముమ్మరం

**నెలాఖరులోగా ప్రభావిత ఆస్తులకు అవార్డులు**

**తదనంతరం పరిహారం చెల్లింపు**

**పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు సీఎం సమీక్ష**

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఒరిజినల్ సిటీ అయిన ఓల్డ్ సిటీలో మెట్రో రైల్ ను త్వరగా పట్టాలు ఎక్కించడానికి సంబంధించిన స్థల సేకరణ ప్రక్రియ వేగవంతం అయింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దాదాపు ఏడున్నర కిలోమీటర్ల నిడివి గల ఎంజీబీఎస్ - చంద్రాయణ్ గుట్ట మార్గంలో భూసేకరణ పనులు ముమ్మరమయ్యాయి. గుర్తించిన 1100 ప్రభావిత ఆస్తుల సేకరణ చకచకా సాగుతోంది.

భూసేకరణ చట్టానికి లోబడి ఈ ప్రభావిత 1100 ఆస్తులకు గాను ఇప్పటికే 900 ఆస్తులకు సంబంధించిన రిక్విజిషన్ ని జిల్లా కలెక్టర్ కి సమర్పించామని, వాటిలో 800 ఆస్తులకు సంబంధించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ ను దఫదఫాలుగా కలెక్టర్ జారీ చేసారని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. నోటిఫై చేసిన ఆస్తులలో 400 ఆస్తులకు ప్రిలిమినరీ డిక్లరేషన్ ను కలెక్టర్ జారీ చేయడం పూర్తయ్యిందని ఆయన చెప్పారు. 200 ప్రభావిత ఆస్తుల పరిహారానికి సంబంధించిన అవార్డులను ఈ నెలాఖరులోగా ప్రకటించడం పూర్తవుతుందని శ్రీ ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. తదనంతరం వెంటనే వాటికి పరిహారం చెల్లించి వాటిని కూల్చే పనులు ప్రారంభం అవుతాయి. తద్వారా మెట్రో రైల్ మార్గ నిర్మాణాన్ని సుగమం చేయనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఈ మార్గంలో ఉన్న వివిధ నిర్మాణాలు, ప్రభావిత ఆస్తుల యాజమానులతో



సానులంగా చర్చించి, వాటిని భూసేకరణ చట్టం ప్రకారం సేకరించి రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్టు శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రోడ్డు విస్తరణలోను, మెట్రో నిర్మాణంలోను మతపరమైన మరియు చారిత్రక కట్టడాలన్నిటినీ తప్పించి వాటిని ఇంజినీరింగ్ సొల్యూషన్ల తో పరిరక్షిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. మెట్రో రైల్ రాకతో పాత నగరం ఎంతో ఆకర్షణీయ ప్రాంతంగా రూపుదాల్చుకోబోతోంది. ఉపాధి అవకాశాలు మెరుగు కావడమే కాకుండా, కాలుష్య రహితంగా ఈ ప్రాంతమంతా గొప్ప అభివృద్ధి సాధించనున్నది. ముఖ్యమంత్రి గారు ఇక్కడి మెట్రో రైల్ మార్గం విషయంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. హెచ్ఏఎంఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి సంయుక్తంగా ఈ భూసేకరణ ప్రక్రియను నిరంతరం సమీక్షిస్తున్నారు. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి గారికి వివరిస్తున్నారు.

# పెద్ద చెల్మేడ గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న

**బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ సంగారెడ్డి జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

మాజీ జెడ్పిటిసిమీనాక్షిసాయికుమార్ఈరోజు మునిపల్లి మండలం పెద్ద చెల్మెడ గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మునిపల్లి మాజీ జెడ్పిటిసిపైతర మీనాక్షి సాయికుమార్కార్యక్రమంలో మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జెట్టి సుధాకర్ మండల నాయకులు బండారి పాండు చిన్న చల్మెడ పార్టీ అధ్యక్షులు ఒగ్గు మోహన్ నాయకులు బుర్ర సురేష్ నరసింహులు మానయ్య ఆలయ ధర్మకర్త కుమార్ వారి కుటుంబ సభ్యులు యువకులు మహిళలు పాల్గొన్నారు...



# బాలయ్యకు ఝలక్ ఇచ్చిన రేవంత్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

రేవంత్ రెడ్డి సర్కార్ బాలయ్య బాబుకు షాక్ ఇవ్వనుంది. తనపై వచ్చే విమర్శలకు రేవంత్ చెక్ పెట్టనున్నారు. జూబ్లీహిల్స్ లోని హిందూపురం ఎమ్మెల్యే, సినీహీరో బాల కృష్ణ నివాసం సగ భాగాన్ని అధికారులు తమ పరం చేసుకోదలిచారు. ఈ మేరకు మార్కింగ్ కు కూడా వేశారు. కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు విస్తరణ పనుల్లో భాగంగా అనేక మంది ప్రముఖుల నివాసాలు తమ భూమిని కోల్పోనున్నారు. మహారాజ అగ్రసేన కూడలి నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకూ ఉన్న ప్రధానభవనాలకు సంబంధించి మార్కింగ్ పూర్తయింది. తమ నివాసం భూమిని కోల్పోయే వారిలో మాజీ మంత్రి జానారెడ్డి, అల్లు అర్జున్ మామ కె. చంద్రశేఖర్ రెడ్డితో పాటు రెండు మీడియాసంస్థలకు చెందిన భవనాలున్నాయి. అనేక మంది పారిశ్రామికవేత్తలు కూడా తమ భూమిని కోల్పోనున్నారు.




# నేడు బిగ్ బాస్ సీజన్-8- ఫైనల్

**బిగ్ బాస్ హౌస్ ను మోహరించిన పోలీసులు**

**హైదరాబాద్ :- తెలుగు వెలుగు ప్రతినిధి**

బిగ్ బాస్ సీజన్ 8 ఫైనల్ నేడు జరగనుంది, ఈ నేప థ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎటు వంటి గొడవలకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. దీంతో జూబ్లీహిల్స్ లో ఉన్న అన్నపూర్ణ స్టూడియోలోని బిగ్ బాస్ హౌస్ వద్ద దాదాపు 300 మంది పోలీసులతో భారీ బందో బస్తు ఏర్పాటు చేసినట్లు జూబ్లీహిల్స్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ తెలిపారు. గత ఏడాది సీజన్ 7 ఫైనల్ లో జరిగిన ప్రమాదం లాంటివి జరగకూడదని ఈ సారి ముందస్తుగానే భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు. ఈరోజు బిగ్ బాస్ సీజన్ 8 ముగింపు దశకు చేరుకుం ది. ప్రస్తుతం బిగ్ బాస్ హౌస్లో ఐదుగురు కంటెస్టెంట్ ఇద్దరు మాత్రమే ఉన్నారు.నిఖిల్, నబీల్, గౌతమ్, అవినాష్, ప్రేరణ ఉన్నారు. ఆదివారంతో ఈ షో ముగిం పు పలకనుంది. నేడే విజే తను ప్రకటించనున్నారు.ఈ క్రమంలోనే అన్నపూర్ణ స్టూడియో వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గతేడాది పల్లవి ప్రశాంత్ విన్నర్ అయిన తర్వాత స్టూడియో నుంచి బయటకు వచ్చాడు. ఈ క్రమంలో అభిమానుల అత్యుత్సాహంతో పరిస్థితి అదుపు తప్పింది. దీంతో ఏడు ఆర్టీసీ బస్సులు, పలు కార్ల అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీంతో ఈ సారి అలాంటి ఘటనలు జరగకుండా జూబ్లీహిల్స్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.జూబ్లీహిల్స్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర రెడ్డి, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్తో సహా ఎస్ఐలు పోలీసు బృందం అంతా బందోబస్తు ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు...




# సృజన లక్ష్మి నగర్ కాలనీలో నూతన కమిటీ ఎన్నిక

**నూతన అధ్యక్షుడిగా గిర్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చాటపల్లి మధుకర్.."**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి )**

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోగల బీరంగూడ సమీపంలో ఉన్నటువంటి సృజన లక్ష్మి నగర్ కాలనీలో ఎలక్షన్స్ ద్వారా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అత్యధిక మెజార్టీతో గిర్నాల శ్రీనివాస్ గెలుపొందారు. ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు ప్రధాన రహదారులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అండర్ డ్రైనేజ్ విద్యుత్ సమస్యలను నూతన ఆలయ నిర్మాణాన్ని చేపడుతామని పేర్కొన్నారు. అంతేకాకుండా కాలనీలో ప్లే గ్రౌండ్ ఓపెన్ జిమ్ వీధి కుక్కల సమస్యను మంచినీటి సరఫరాను గణేష్ ఉత్సవాలను అంగరంగ నిర్వహిస్తానని తెలిపారు. కాలనీవాసులు నన్ను ఎన్నుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అధ్యక్షుడు గిర్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చాట్లపల్లి మధుకర్, ప్రధాన కార్యదర్శి డి సీతారాముడు, సహాయ కార్యదర్శి డి రవికుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంకిషోర్, కోశాధికారి సుధీర్ మరియు కమిటీ సభ్యులు నరసింహులు, సందీప్ రెడ్డి, మోహన్ రెడ్డి ,విద్యాసాగర్, నవీన్ రెడ్డి, అభిలాష్ మరియు మురళి కి కాలనీ వాసులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# దత్త జయంతి సందర్భంగా ఆదివారం నాడు శ్రీ మాణిక్య ప్రభు మందిరంలో శ్రీ దత్త జోలి పూజా కార్యక్రమాలు మరియు దీపార్చన కార్యక్రమం

**( సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

శ్రీ భవాని లలిత మండలి వారి ఆధ్వర్యంలో దత్తజన్మోస్తవ హరికథ కార్యక్రమం భక్తులకు విన్నవించడం జరిగింది.శ్రీ గీత జ్ఞాన మందిరం ఆధ్వర్యంలో గీత పారాయణం చేపడం జరిగింది.అనంతరం పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు మరియు ఆలయ కమిటీ సిబ్బంది తతలు పాల్గొన్నారు.





# జన్మదిన సందర్భంగా తమిళనాడులోని కుంభకోణంను సందర్చిన

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

జన హృదయ నేత మన సంగారెడ్డి నియోజక వర్గ అసెంబ్లీ కంటెస్టెంట్ అభ్యర్థి మరియు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు తన జన్మదినాన్ని పురస్కరించుకొని తమిళ నాడు రాష్టానికి సంబందించిన కుంభ కోణంలోని ఆలయాలలో తన సతీమణి పులిమామిడి మమత, కుమార్తె మాధవి, కుమారుడు మనోజ్ లతో కలిసి కుటుంబ సమేతంగా ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజక ప్రజలందరూ ఎల్లవేళలా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని పులిమామిడి రాజు ఆ భగవంతున్ని ప్రార్థించానన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బట్టాచార్య సుందరయ్య పంతులు, పట్లోళ్ల వీరా రెడ్డి, గురు ప్రసాద్, సోమ శంకర్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.





# మైలారాం మల్లన్న స్వామి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా

**శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మరియు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి**

**డిసిసి ప్రధాన కార్యదర్శి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 15**

నారాయణఖేడ్ పట్టణం లోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి నివాసంలో ఈరోజు ఎమ్మెల్యే గారి నివాసానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పోర్ట్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి గారు విచ్చేసి ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మైలారం మల్లన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మరియు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం గ్రామస్తులు మరియు గ్రామ పెద్దలు వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు శివ రాథోడ్ తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, బోజి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,పండరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు,శ్రీకాంత్ యువ నాయకుడు, మరియు అనంతసాగర్ గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# ఉద్యోగస్తులందరినీ కడుపులో పెట్టుకుని చూసుకునేదే కాంగ్రెస్ పార్టీ

## -నాడు మీకు ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్

## -నేడు మీ సమస్యలను పరిష్కరించేది కాంగ్రెస్

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 15 తెలుగు వెలుగు న్యూస్**

ఎస్ఎస్ఏ ఉద్యోగస్తుల ధర్నా శిబిరాన్ని సందర్శించిన సమస్యలు తెలుసుకున్న ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మేఘారెడ్డి తమ సమస్యలను పరిష్కరించాలి కోరుతూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్ని ఆదివారం నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించిన ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మీకు ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నేనని నేడు ఆ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి మీకు న్యాయం చేసేది కూడా కాంగ్రెస్ పార్టీ నేనని వారు వివరించారు. గత ప్రభుత్వంలో ధర్నా చౌక్లను ఎత్తివేసి ధర్నా చేసే వారిని అక్రమ అరెస్టులు చేసి నాన్న ఇబ్బందులకు గురి చేశారని నేడు కాంగ్రెస్ ధర్నాచౌకుల వద్దకే వెళ్లి వారి సమస్యను అడిగి తెలుసుకుంటుందని ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి ఉందని వారన్నారు. ప్రభుత్వంలో ఉండి విధులను విస్మరించి ఇలా ధర్నాలు చేయడం ద్వారా ఉపయోగం లేదని మన పిల్లలకు అందించే విద్యాబుద్ధులను అందించకుండా వారిని నష్టపరిచిన వారమవుతావని సమస్యల పరిష్కారానికి నేరుగా ధర్నాలు చేయడం మీలాంటి ఉపాధ్యాయులకు సరిపోదని వారు పేర్కొన్నారు. మీ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎంపీ ఎమ్మెల్యే లు ఉద్యోగస్తులకు హామీ ఇచ్చారు. ఏదైనా ధర్నా చేపట్టే ముందు ప్రభుత్వానికి ముందస్తు సమాచారం అందించాలని గత పది సంవత్సరాల సమస్యలు పరిష్కరించేందుకే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని నాటి మాదిరి నేడు ధర్నాలు చేయడం సబబు కాదని వారు వారించారు. వీలైనంత త్వరగా మీ సమస్యను పరిష్కరిస్తామని వారు ఉద్యోగస్తులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 15 :**

హత్నూర మండల పరిధిలోని పల్పనుర్ గ్రామంలో శ్రీ పార్వతీ సహిత రాజరాజేశ్వరస్వామి ఆలయం వద్ద నూతన శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మందిర నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్పనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయం తో గ్రామంలో భక్తి భావం నెలకొంటుందని అన్నారు. గ్రామస్తులంతా పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఆఖరి రోజు అయిన ఆదివారం ఆలయం వద్ద విగ్రహ ప్రతిష్టాపనలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు.. వేద పండితుల మంత్రోచనాలు జరుగగా పల్పనూరు పరిసర గ్రామాల నుండి ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా పలువురు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..





# సర్పంచ్ అభ్యర్థా... మజాకా!

## నోటీకి ఎంతోస్తే అంతే హామీ

## ఏది పడితే అదే

## ఆ వర్గం ఈ వర్గం అనే తేడా లేదు అందరికి అన్ని హామీలుహామీలను అమలు చేయడానికి నిధులు ఎక్కడి నుండి వస్తాయి అనే ఆలోచన లేదు

**( మంచిర్యాల తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**



కొంతమంది అయితే ముస్లిం మత పెద్దలకు, హిందూ పండితులకు క్రైస్తవ పాస్టర్లకు సంవత్సరానికి 10,116 ఇస్తారటమరి కొంతమంది అయితే ప్రతి ఆడ పిల్ల పెళ్ళికి 10,116 రూపాయలు ఇస్తామని పెద్దలకుమందుపార్టీలు,యువకులకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, సెటిల్ కిట్లు అవా ఇవా అన్ని ఇస్తామని బొంకుడు మాటలుఅనవసరపు హామీలను ఇస్తున్నారురాష్ట్ర ముఖ్య మంత్రి అభ్యర్థికి మించిన హామీలు తినేటి విందులుగ్రామ పంచాయతీ పై పూర్తి అవగాహనా ఉన్నా వారికి సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలి:తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీంతో అప్పుడే ఆశావాహులు ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. అధికారంలోకి వస్తే తామేం చేస్తామో చెప్పేస్తున్నారు. ప్రస్తుతానికి స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకుండానే.. అప్పుడే కొందరు ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్నారు. అసలు సర్పంచ్ విధులు పై అవగాహనా ఉందా అభ్యర్థులకు వీధి దీపాల ఏర్పాటు,నిర్వహణ,గ్రామీణ విద్యుదీకరణ,ఆరోగ్యం, పారిశుద్ధ్యం, అంటు వ్యాధులనివారణ చర్యలు, వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామ ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ జనన, మరణాల నమోదు,పరిధిలోని మార్కెట్ల నిర్వహణ,పశుగ్రాసాన్నిచ్చే పచ్చికబయళ్ల పెంపకం నిర్వహణ తాగునీరు సరఫరా,మహిళా శిశు సంక్షేమం,ఎరువు నిల్వకు స్థలాల,కేటాయింపు,జనగణనకు సహాయం,వ్యవసాయం, వర్తక,వాణిజ్యాల వృద్ధి,భూమి అభివృద్ధి, భూసంస్కరణలకు సహాయం,రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన,విధులనిర్వహణ,భూమి శిస్తు వసూలు,ప్రాథమిక పాఠశాలల స్థాపన, నిర్వహణ,సేంద్రీయ ఎరువుల తయారీ,గ్రామ పంచాయతీ అర్థిక వనరులననుసరించి విధులు గ్రంథాలయాల ఏర్పాటు, వాటి నిర్వహణ,సాంప్రదాయేతర శక్తి వనరులు,పేదరిక నిర్మూలన పథకాలు,సాంస్కృతిక కార్యకలాపాలు ఇవి సర్పంచ్ చేయాల్సిన పనులు ఇదే కాకుండా అదనంగా రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ప్రభుత్వం తీసుకుని వస్తున్న కొన్ని పథకాలు అమలు చెయ్యాలి.గ్రామాల అభివృద్ధి పై అవగాహనా ఉండాలి. గ్రామ పంచాయితీ ని ఆదర్శ గ్రామ పంచాయతీ గా నిలబెట్టడం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోని అభివృద్ధిలో ఎలా తీసుకోని పోవాలి అని ఆలోచన చేసి మద్య పాన నిషేధం, గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం పడేఏయకుండా తగు సూచనలు చెయ్యాలి. స్వచ్చత పై గ్రామ ప్రజలకు అవగాహనా కలిగించి వారిని చైతన్యం చెయ్యాలి.ప్రతి నెల గ్రామ సభ నిర్వహించడంఒక గ్రామపంచాయితి పరిధిలోని ఓటర్ల జాబితాలో నమోదైన వ్యక్తులను ఒక దగ్గర చేర్చి గ్రామసభ పెట్టాలి. గ్రామసభ సంవత్సరానికి 180 రోజులకు మించకుండా తప్పకుండా రెండు సార్లు గ్రామ సభ జరపాలి. గ్రామ సభకు సర్పంచ్ లేదా ఉప సర్పంచ్ అధ్యక్షతన జరగాలి. గ్రామసభకు 50 మంది లేదా 1/10వ వంతు మంది సభ్యుల కోరికపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన గ్రామ బడ్జెట్ ఆమోదంలో గ్రామసభ కీలకం వ్యవహారించాలి. గ్రామ పంచాయతీ గ్రామసభకు బాధ్యత వహిచాలి. గ్రామాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందించడంలో కీలకపాత్ర వహించాలి.గ్రామ పంచాయతీ విధులు గ్రామ పంచాయతీకి సంబంధించిన సంవత్సర ఆదాయ వ్యయాయ లెక్కలు, గత కాలపు పరిపాలన, ఆడిట్ నివేదికలను నిరంతరం చూసుకోవాలి.గ్రామ పంచాయతీ అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులను గుర్తించి వారికి ఆ పథకాలు వర్తించేలా చర్యలు చేపట్టాలి.వచ్చే వ్యవసాయ కాలానికి చేపట్టే పనులు, బడ్జెట్లో ఆమోదించాల్సిన అంశాలను ప్రస్థావించాలి.పన్నుల మార్పుల ప్రతి పాదనలు, పన్ను బకాయిదారులను, కొత్త కార్యక్రమాల లబ్ధి దారుల ఎంపిక జాబితా రూపొందించాలి.సమాజాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ద్రవ్య, వస్తు సంబంధమైన విరాళాలు సేకరించాలి.అన్ని వర్గాల మధ్య శాంతి ఐక్యతా భావాలను పెంపొందించేందుకు కృషి చెయ్యాలి.ఇది గ్రామ పంచాయతీ సర్పంచ్ కు ఉన్నా బాధ్యత. ఇవి కచ్చితంగా అమలు చేస్తే చాలు గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా దేశం, రాష్ట్రములో గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా నిల బెట్టొచ్చు కానీ ప్రస్తుతం గ్రామ పంచాయతీ అభ్యర్థులకు ఈ విషయాల పై అవగాహనా లేక ఏది పడితే అది మాట్లాడుతున్నారు. నోటీకి ఎంతోస్తే అంతే హామీలను ఇవ్వసాగారు.ఉదాహరణకు యాదాద్రి జిల్లాకు చెందిన పుష్పలత శ్రీవల్లికు రాజకీయాలపై ఆసక్తి ఎక్కువ. దీంతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆమె సిద్ధమవుతుఆడపిల్ల పుడితే రూ. 5వేలు. 14 హామీలతో సర్పంచ్ అభ్యర్థి మేనిఫెస్టో వైరల్ అవుతుంది.మరో అభ్యర్థి ఖమ్మం జిల్లా పరిధిలోని ఓ మండలంలో ఓ చారి గారు నోటీకి ఎంతోస్తే అంతే హామీ ఏది పడితే అదే చెప్పేస్తున్నారు.ఆ వర్గం ఈ వర్గం అనే తేడా లేదు అందరికి అన్ని హామీలు ఇచ్చేస్తున్నారు.హామీలను అమలు చేయడానికి నిధులు ఎక్కడి నుండి వస్తాయి అనే ఆలోచన లేకుండా ఎలా పడితే అలా మాట్లాడుతున్నారు.కొంతమంది అయితే ముస్లిం మత పెద్దలకు, హిందూ పండితులకు క్రైస్తవ పాస్టర్లకు సంవత్సరానికి 10,116 ఇస్తామని కూడ హామీలను ఇవ్వసాగారు.మరి కొంతమంది అయితే ప్రతి ఆడ పిల్ల పెళ్ళికి 10,116 రూపాయలు ఇస్తామని,పెద్దలకు మందు పార్టీలు, యువకులకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, సెటిల్ కిట్లు అవా ఇవా అన్ని ఇస్తామని బొంకుడు మాటలు,అనవసరపు హామీలను ఇస్తున్నారు ఈ తతంగం అంతా గమనిస్తున్న ప్రజలు రాష్ట్ర ముఖ్య మంత్రి అభ్యర్థికి మించిన హామీలు, స్థానిక నాయకులకు తినేటి విందులు ఇవ్వడం వెనకలా రహస్యం ఏంటో అని ఆలోచన చేస్తున్నారు.ప్రజలు ఆలోచన చెయ్యాలిపల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, పల్లెలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాలు, రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశాలు అభివృద్ధి చెందుతాయని మహాత్మా గాంధీ గారు అన్నా మాటలను ఆలోచన చేసి రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పల్లె ప్రజలు సరైన అభ్యర్థిని సర్పంచ్గా ఎన్నుకోనగలిగితే గ్రామ పంచాయతీ అభివృద్ధి సాధ్యం అవుతుంది అనేది సత్యం. తాయిలాలు ప్రకటించే వారి నుండి మరియు ఓటర్లను మందు బానిసలుగా మర్చి వారి దగ్గర ఉన్నా డబ్బు మదంతో ఏది పడితే అది చేస్తామని అనుకుంటున్నా వాళ్ళ నుండి పంచాయతీలను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది. ఈ రోజు తన సొంత డబ్బులు పెట్టే వాడు రేపు గెలిచాక ఖర్చు పెట్టిన దానికి పది రేట్లు గ్రామ పంచాయతీ నుండి సంపాదన చేసుకోవడం మాత్రం పక్క. ఎటువంటి స్వార్థం లేకపోతే ఈ ఎన్నికలు జరిగే ఆరు నెలల ముందు నుండి మాత్రమే జనాల మధ్యలో తిరుగుతూ ఎన్నడూ లేని స్వార్థ కపట ప్రేమ మరియు సహాయ సహకారాలు అందిస్తున్న వారి దుర్బుద్ధి ని ప్రజలు పసి గడితే బాగుంటుంది.డబ్బు ఉన్నోడే రాజకీయం చెయ్యాలాప్రస్తుత పరిస్థితి చుస్తే సర్పంచ్ గా ఉండి గ్రామానికి ఎన్నో మంచి పనులు చెయ్యాలని గ్రామాలలో ఎంతోమంది మంచి వ్యక్తులు మరియు చదువుకున్న యువత ఆశ కలిగి ఉన్నా ప్రస్తుతం డబ్బులు ఉన్నా వారి ముందు మేము నీలాదొక్కుకో గలమా అనే సందేహాలు వారిలో వ్యక్తం అవుతుంది. కాబట్టి గ్రామ పంచాయతీ ప్రజలు పాలేవో నీళ్లేవో గమనించుకొని ఓట్లు వేస్తె గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిస్వార్థ, గ్రామం పట్ల ప్రేమ, గ్రామ అభివృద్ధి లక్ష్యం కలిగిన నాయకులు బయటకు వస్తారు అని తెలిపారు.గ్రామపంచాయతీ విధివిధానాలపై పూర్తి అవగాహనతో ఉన్నా వారికి అవకాశం ఇవ్వాలని జనాలు కోరుకుంటున్నారు.

# ట్రాన్స్ఫార్మర్ యొక్క ఎర్తింగ్ వైర్ షాక్ తగిలి గేదె మృతి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 15**

నారాయణఖేడ్ మండల పరిధిలోని కొండాపూర్ హనుమాన్ మందిర్ తాండకు చెందినటువంటి రాథోడ్ లక్ష్మీబాయి భర్త మాణిక్ నాయక్ గారి గేదె శనివారం రోజున సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ యొక్క ఎర్తింగ్ వైర్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఎప్పటిలాగే తన వ్యవసాయ క్షేత్రంలోనే తాడుతో మెయడానికి కట్టి వేసేవారు. తాడు తెంపుకొని ట్రాన్స్ఫార్మర్ ఎర్తింగ్ కి షాక్ తగిలి చనిపోవడం జరిగినది. కూలి పనులకు వెళ్లి సాయంత్రం వచ్చి చూసేసరికి చనిపోయి ఉంది. వాళ్ల కుటుంబం యొక్క ఆధారం జీవనోపాధి గేదెలు పోషణం పైన జీవనం సాగిస్తూ ఉండేవారు. వారం రోజుల్లో ఈనడానికి నిండు సూలు ఉండేటటువంటి గేదె చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు గేదె విలువ 80,000 (యేనభైవేయిలు) గా ఉంటుందని చెప్పారు ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలని లక్ష్మి బాయి భర్త మాణిక్ నాయక్ ప్రభుత్వానికి మరియు అధికారులను విన్నవించుకున్నారు



# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను తన వివాహానికి ఆహ్వానించిన పీవీ సింధు

**అమరావతి: డిసెంబర్ 15 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఒలింపిక్ పతక విజేత, తెలుగు తేజం పీవీ సింధు త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. పెద్దలు కుదిర్చిన సంబంధంతో వివాహ బంధంలోకి భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అడుగుపెట్టబోతోంది. ఈ నెల 22న రాజస్థాన్ లోని ఉదయ్పూర్ వేదికగా పీవీ సింధు వివాహం జరగనుంది. ఈ క్రమంలో పలువురు ప్రముఖులను తన వివా హానికి హాజరు కావాలని సింధు ఆహ్వానిస్తోంది. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ను తన వివాహానికి హాజరు కావాలని పీవీ సింధు ఆహ్వానించారు. మంగళగిరిలోని పవన్ కార్యాలయానికి వెళ్లి పెళ్లి శుభలేఖను అందజేశారు. శనివారం మధ్యాహ్నం పీవీ సింధు కుటుంబ సభ్యుల మధ్య ఎంగేజ్మెంట్ వేడుక నిర్వహించబడిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సింధు, వెంకట దత్తసాయి పరస్పరం ఉంగరాలు మార్చుకున్నారు. పీవీ సింధు వివాహం ఈ నెల 22న రాజస్థాన్లోని ఉదయ్పూర్ ప్యాలెస్లో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నా యి. ఈ వివాహానికి ప్రధాని నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షా, భారత్ క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ హాజరు కానున్నట్లు సమాచారం.

# మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఆరేపల్లి, సీతారాంపూర్ బస్తీలో ఉచిత వైద్య సేవలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 15**

మాధవ సేవాసమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత వైద్య శిబిరము నగరములోని ఆరెపల్లి సీతారాంపూర్ బస్తీలో గల శ్రీ రాజరాజేశ్వర కాలనీలో నిర్వహించారు. డాక్టర్ చక్రవర్తుల రమణాచారి , డాక్టర్ ఎల్ రవికాంత్ ,డాక్టర్ శేష శైలజ వైద్య బృందము పార్టీ వైద్య శిబిరంలో పాల్గొని బస్తీ లో అనారోగ్యంతో వున్న 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరంలో భాగంగా మధుమేహ థైరాయిడ్ పరీక్షలను కూడా నిర్వహించారు. ప్రధానంగా బస్తీ లోని ప్రముఖులు బొజ్జయ్య బస్తి స్థితిగతులు ఆరోగ్య సమస్యల గురించి సమగ్రంగా తెలియజేశారు. అనంతరండాక్టర్ రమణాచారి బస్తి వాసులకు ఆరోగ్య సూచనలు పరిశుభ్రతల గురించి బస్తీ వాసులకు వివరించారు. ఈ శిబిరంలో మాధవ సేవాసమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి గుర్రాల మహేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సమితి సభ్యులు విభాగ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్జి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి తాసిల్దార్ కార్యాలయంలో పెరిగిపోతున్న అవినీతి

# ప్రతి పనికి ఓ రేటు..డబ్బులు ఇస్తేనే పని పూర్తి

### డబ్బులు ఇస్తే చాలు కోర్టు కేసుల్లో ఉన్నా భూములను కూడ మి పేరు పై రిజిస్ట్రేషన్ చేసేస్తారు

**భూముల రిజిస్ట్రేషన్‌కు భారీగా వసూళ్లు ఎకరం పై బడితే రూ.లక్షన్నర వరకు లంచం డిమాండ్**

**మండలంలోని 'రెవెన్యూ' శాఖకు అవినీతి మకిలీ పట్టుకున్నది**

**ట్రాన్సర్ మీద మండలానికి రావాల్సిన ఆర్ఐ ని నిలువరించి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వేరే మండలానికి ట్రాన్సర్**

**తాసిల్దార్ మరియు మొత్తం తాసిల్దార్ ఆఫీస్ మొత్తాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకొని ఆర్ఐ సారు**

**ఓ చీమ చెప్పినట్టే సాగాలి తాసిల్దార్ ఆఫీస్ అంతా.. ఆ చీమే మొత్తం లావాదేవీలు నడిపేది**

(మంచిర్యాల తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

పారదర్శక సేవలు, అక్రమాలకు చెక్ పెట్టేలా ఎన్ని సంస్కరణలు చేపట్టినా.. అవినీతి, అక్రమాలు ఆగడం లేదు. కంచే చేను మేసిన చందంలా అక్రమాలను అడ్డుకోవాల్సిన ఉన్నతాధికారులే అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు.గిరిజన ప్రాంతంలో భూముల ధరలు తక్కువగా ఉండడంతోపాటు, రిజిస్ట్రేషన్ శాఖకు స్టాప్ డ్యూటీ చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.100 స్టాప్ పేపర్‌పై రాసుకున్న ఒప్పందంతోనే భూమిని రిజిస్ట్రేషన్ జరిగిపోతుంది. దీంతో భూముల క్రయవిక్రయదారుల నుంచి రెవెన్యూ ఉద్యోగులు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎకరం పైబడి భూమి రిజిస్ట్రేషన్ ఫైలును రూపొందించి సబ్‌కలెక్టర్ కార్యాలయానికి పంపడానికి తహసీల్దారు కార్యాలయాల్లో రూ.లక్షన్నర వరకు వసూలు చేస్తున్నట్టు బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారసత్వ భూములను రక్తసంబంధీకులు పంపకాలు చేసుకున్నప్పుడు కొత్తగా పట్టాదారుపాస్ పుస్తకాలు జారీచేయాలి. ఈ పనులకు రూ.వేలల్లోనే ముట్టజెప్పాలి.పైసా పెంకో తమాషా దేకో అనే చందంగా సింగరేణి తాసిల్దార్ ఆఫీస్ యవ్వారం సాగుతుంది. తాసిల్దార్ ఆఫీస్లో ఉండే ఓ ఆర్ఐ చెప్పినట్టు తాసిల్దార్ వింటున్నాడు అంటే అర్థం చేసుకోవచ్చు దందా ఎలా సాగుతుంది. మొత్తం మండల ఎంఆర్ఓ ఆఫీస్నే తన గుప్పిట్లో పెట్టుకొని ఇష్టారాజ్యాంగ దోపిడీ దందాకు తెర లేపినట్టు తెలుస్తుంది.

**ప్రజల బ్రతుకులను లంచం పేరుతో ఛిద్రం చేస్తున్న చీమ**

చెక్కెర ఎక్కడ ఉంటె అక్కడ చీమ వాలుతుంది అది దాని స్వభావం అలాగే డబ్బు వాసనా ఎక్కడ ఉంటె అక్కడ వాలిపోతుంది ఈ సింగరేణి చీమ. ఆర్ఐ చెప్పిన విధంగా ఎక్కడ ఏ లావాదేవీలు ఎలా నడపాలో అలా చీమ పని చేస్తుంది. ఇంతకీ సింగరేణి తాసిల్దార్ ఆఫీస్లో ఈ చీమ పోస్ట్ ఏమంటారా ప్రభుత్వ ఉద్యోగా కాదు, అవుట్సోర్సింగ్ ఉద్యోగా కాదు మరి కాంట్రాక్టు ఉద్యోగా కాదండీ ఏమి లేదు మన ఆర్ఐ నియమించిన బినామీ ఉద్యోగం. ఎక్కడ వసూల్ చెయ్యమని చెబితే అక్కడ వసులు చేసుకొని రావాలి. ముట్టినవి అని చీమ చెబితేనే అక్కడ ఆర్ఐ గారి పెన్ను కదులుతుంది లేకపోతే లేదు ఇలా ప్రజల రక్త



మాంసాల్ని లంచం పేరుతో దోచుకోవడం విరిద్దరి పని అవునండోయ్ చెప్పడం మర్చిపోయా ఈ తతంగం అంతా పాపం తాసిల్దార్ సారు కు తెలియదు కదా ఆయన్ను ఎందుకు బద్నామ్ చేస్తున్నారు అంటారేమో అంతా సారు వారి చలువే తాసిల్దార్ వారికి వాటా ప్రకారం ముట్టాల్సింది బారాబర్ ముట్టాల్సిందే ఇది సింగరేణి తాసిల్దార్ ఆఫీస్ వారి దందా.

డబ్బులు ఇస్తే చాలు కోర్టు కేసుల్లో ఉన్నా భూములను కూడ మి పేరు పై రిజిస్ట్రేషన్ చేసేస్తారు

భూ వివాదం(%ఖుఅు ఎఅం-జూబ్వం%) కోర్టులో ఉండగానే తన భూమిని అక్రమంగా వేరొకరి పేరుపై రిజిస్ట్రేషన్(%×శ్రీశ్రీవస్త్రుశ్రీ తీవస్త్రఅం-ˉతీఫ్అశీఅ%) చేశారని ఆరోపిస్తూన్న భాగ్యనగర్ వాసి గత కొన్ని సంవత్సరాలుగా తమకు వేరే వారి మధ్యలో 14 ఎకరాల భూమి నిమ్మితం కొనసాగుతున్న భూ వివాదం కోర్టులో ఉండగా రిజిస్ట్రేషన్ కోసం కూడ పంపరట ఈ ఆర్ఐ వన్ అసలు ఆర్ఐ వన్ కు భాగ్యనగర్ మరియు ఇంకొన్ని పంచాయతీ పరిధిలోని భూ సమస్యలకు ఎటువంటి సంబంధం లేదు.మండల పరిధిలోని కొన్ని పంచాయితీలు ఆర్ఐ టు పరిధిలోనికి వస్తుంది. కానీ డబ్బు వాసనా చుస్తే ఆగని మన ఆర్ఐ వన్ వెంటనే అవతలి వ్యక్తుల తాంబూలం పుచ్చుకొని వెంటనే రిజిస్ట్రేషన్ కార్యక్రమం మొదలు పెట్టారు. కొన్ని ఫేక్ డాకుమెంట్స్ క్రియేట్ చేసి ఇది ఇరువురి ఇష్ట పూర్తిగా జరుగుతున్నట్టు క్రియేట్ చేసి భూ రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అస్సలు విషయం తెలుసుకున్న బాధితులు తిరిగి ప్రతిఘటించే సరికి తోక ముడుచుకున్న సందర్భం కుడా ఉందంటే మన ఆర్ఐ వన్ గారి లంచ లీలలు అన్ని ఇన్ని కావు.

**ట్రైబ్ టు నాన్ ట్రైబ్ భూ బాధలయింపు**

నాన్ ట్రైబ్స్ ధ్యేయంగా విచ్చలవిడిగా భూ బదలాయింపు పట్టాలు చేస్తున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆమోదం తెలుపుతూన్న తహసిల్దార్ అందుకు మధ్యవర్తిత్వం వహిస్తున్న చీమ రూల్ ప్రకారం ఒక వ్యక్తి తన భూ బదలాయింపు జరపాలంటే కొనుగోలు చేయాలన్న విక్రయించాలన్న మీ సేవలో అప్లై చేసుకోవాలి కానీ సింగరేణి మండలంలో ఇదంతా ఏమీ వర్తించదు ఇక్కడ రూల్స్ ని ఫాలో అవ్వరు ఇక్కడ ఏజెన్సీరూల్స్ ను బ్రేక్ చేస్తారు. ఏజెన్సీ భూముల కబ్జా కొనసాగుతోంది. గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూ గిరిజనేతరులు భూములు కబ్జా చేస్తున్నారు. ఈ తంతు బహిరంగంగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.ఇక్కడ గిరిజన చట్టాలైన 1/70, పెసా చట్టాలు అమలులో ఉన్నాయి అయినా తమకేమి పట్టదు అంటూ మనం మనం ఒకటి అంటూ గిరిజనేతరులతో కలిసి గిరిజన చట్టలకు తూట్లు పొడుస్తున్నట్లు కారేపల్లి మండల ప్రజలు చర్చించుకుంటున్నారు

# పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

### -కాంగ్రెస్ పార్టీ నాయకులు మండ్ల దేవన్న నాయుడు

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 15 తెలుగు వెలుగు న్యూస్**

ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ప్రతిష్టంగా చేపట్టారు. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు సర్వే చేపట్టారని వనపర్తి పట్టణంలో అర్హులైన వారు 1.వ వార్డ్ రాయి గడ్డ వీధి నడింగేరి లోలిస్టులో పేరు ఉన్నవాళ్లు సర్వే అధికారులకు సహకరించాలని మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తొలినాళ్లలోనే ప్రజా పాలన కార్యక్రమం ద్వారా పేదల అవసరాలను ప్రభుత్వం గుర్తించిందన్నారు ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అప్ ద్వారా వీరిలో అర్హులను గుర్తిస్తున్నారు పేర్కొన్నారు

# జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి...

### బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం వల్ల మన్యం పుణ్యం ఎరుగని నిండు ప్రాణం బలైందని బాధ్యత కుటుంబాన్ని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ ఇందిర గాంధీ పురం లో నాలలో పడి చనిపోయిన సంఘటన స్థలానికి స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో కూల్చివేసిన నాలా గోడను కట్టకుండా వదిలేయడంతో ఆడుకుంటూ నాలాలో ఎనిమిది సంవత్సరాల మోజామిల్ ( 8 ) బాలుడు కొట్టుకపోయి మృతదేహం హుస్సేన్ సాగర్ లో లభ్యమైందని కనీసం అధికారులు స్పందించకుండా పలుమార్లు ఫోన్ కాల్ చేసిన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించకపోవడం ఇంత నిర్లక్ష్యంగా అధికారులు పనిచేయడం వల్లే బాలుడు మృతి చెందాడని బాధిత కుటుంబానికి జిహెచ్ఎంసి అధికారులు అండగా నిలిచి నష్టపరిహారం చెల్లించాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, ఆవుల రవీందర్ రెడ్డి, శ్రీహరి, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# పాపిరెడ్డి నగర్ లో సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తా...

### పాపిరెడ్డి నగర్ మాజీ అధ్యక్షులు చంద్రరెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పాపిరెడ్డి నగర్ లో సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని పాపిరెడ్డి నగర్ మాజీ అధ్యక్షులు ఊట్ల చంద్రరెడ్డి పేర్కొన్నారు. బస్తీలోని రోడ్ నెంబర్ 9 బ్లాక్ సి లో భూగర్భ డ్రైనేజీ రోడ్లపై మురుగు పాడుతున్న సమస్యను స్థానికులు చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తక్షణమే స్పందించిన చంద్రారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి సిబ్బంది ఆదివారం చేపడుతున్న పనులను చంద్రారెడ్డి దగ్గర ఉండి పరిశీలించారు. బస్తీలోని ప్రతి సమస్యను పరిష్కరించి ఆదర్శవంతమైన బస్తీగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తూ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు అధికారులకు సిబ్బందికి, బస్తీ వాసుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ భగవంతు రెడ్డి, నరసింహులు , చంద్రయ్య, రాజు, గోపాల్, కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హైదర్నగర్ డివిజన్లో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ నిజాంపేట్ రోడ్ లోని సాయి గణేష్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు కొడాలి రవికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కొడాలి రవి కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటే ప్రతి కార్యకర్తకూ ధైర్యం, భరోసా ఉంటుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ఆవిర్భవించిన టీడీపీ.. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ఇక నుంచి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ అల్లు , మేక శ్రీధర్ , దగ్గుపాటి వెంకటేశ్వరరావు , కడియాల శివ, ఎస్ వి రావు, గుర్రం రాము, యాద్దురి బ్రమ్మం , చిన్ని , రమేష్ , అప్పారావు , శ్రీనివాస్ యద్దవ్ , సుబ్బారావు సరస్వతీ , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 15 తెలుగు వెలుగు న్యూస్**

ఘనపూర్ మండల్ కమలోదిన్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వంశీ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మన ప్రియతమా అభిమాన నాయకుడు వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి అన్న కార్యక్రమం లో పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి మండల్ నాయకులు సాయి చరణ్ రెడ్డి బాలకృష్ణ రెడ్డి గంజాయి రమేష్ రామకృష్ణ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు శ్యామ్ కృష్ణయ్య మున్నూరు జయాకర్ దేవన్న ప్రకాష్ మాసయ్య బాబు లక్ష్మారెడ్డి అజిమ్ యూత్ కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు నవీన్ గౌస్ ముజాహిద్ రాములు తదితరులు గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శంకరపల్లి మాజీ మంత్రి హరీష్ రావు రాక

**తెలుగు వెలుగు డిసెంబర్ 15**

శేరిగూడ మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ ఇంద్ర రెడ్డి ట్రస్ట్ చేర్మెన్ పి కార్తీక్ రెడ్డి, శంకర్ పల్లి సొసైటీ చేర్మెన్ బద్దం శశిధర్ రెడ్డి, శంకర్ పల్లి మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ రాజు నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు లింగం ముదిరాజ్, ఉపేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి,లక్ష్మి ప్రసన్న రెడ్డి, ఇంద్రశేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ప్రమాదవశాత్తు మృతి చెందిన బాలుడి కుటుంబాన్ని ఆదుకుంటాం.. బండి రమేష్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఫతేనగర్ డివిజన్ ఇందిరాగాంధీపురం లో ఆడుకుంటూ నాలాలో పడి కొట్టుకుపోయి మృతి చెందిన ముజమిల్ తల్లిదండ్రులను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం వారి నివాసంలో కలిసి పరామర్శించారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి మృతుడి తల్లిదండ్రులను కలిసి ఓదార్చారు. జరిగిన నష్టం పూడ్చలేనిదని ఘటన బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్లో మాట్లాడి బాదిత కుటుంబానికి తగు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# సాక్షి ఇంచార్జ్ తోట్ల పరమేష్ గౌడ్ నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న

### ఎమ్మెల్యేలు, పలువురు నాయకులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ చైతన్య నగర్ లో సీనియర్ పాత్రికేయులు కూకట్ పల్లి జోనల్ సాక్షి ఇంచార్జ్ తొట్ల పరమేష్ గౌడ్ స్వామి నూతన గృహప్రవేశానికి వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ప్రముఖ పారిశ్రామికవేత్త కురుమయ్య గారి కొండలరావు, దామోదర్ రావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, మాధవరం రోజా దేవి రంగారావు, ఉప్పలపాటి శ్రీకాంత్, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత గౌడ్, గోట్టిముక్కల పద్మారావు లు ఆదివారం హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పరమేష్ స్వామి ఘనంగా శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ సరోరా, యువ నాయకులు దొడ్ల రామకృష్ణ గౌడ్, రామారావు, గాద శివ చౌదరి, చిరుమర్తి రాజు, బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల మహేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, కిషోర్, భాస్కర్ రెడ్డి, గణేష్ గౌడ్ టీయూడబ్ల్యూజే ఐజేయు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ తో పాటు పలువురు పాత్రికేయ మిత్రులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

## -విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో

## పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**శేరిలింగంపల్లితెలుగు వెలుగున్యూస్ 15**

కూకట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని మియాపూర్ ఆల్విన్ క్రాస్ రోడ్ లోని బాంకెట్ హాల్ లో నిర్వహించారు.24 ఏళ్ల కిందట చదువుకున్న విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకున్నారు.వివిధ ప్రాంతాలలో స్థిర పడిన వారంతా వచ్చారు.ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సరదాగా ఆడి పాడారు. ఈ పాతికేళ్లలో జీవన పోరాటంలో విద్య, ఉద్యోగం, పెళ్లి, పిల్లలు బాధ్యతల్లో మునిగి తేలే ఉరుకుల పరుగుల జీవితాల్లో ఒకరోజుని మరలా మిత్రులు, ఉపాధ్యాయులతో గడిపి, పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందచేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోజకులైనప్పుడే ఉపాధ్యాయులు ఆనందపడతారన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ బాల్యం ప్రతి ఒక్కరికి జ్ఞాపకమని, ఆ వయస్సులో చేసిన అల్లర్లు, చిలిపి పనులు ఎప్పటికి మర్చిపోలేరని, వాటితో పాటు చిన్న నాటి నేస్తాలను మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మావతి, స్వర్ణ లీలా,రామలింగ రాజు, శ్యామల దేవి, విజయమ్మ, ఈశ్వరమ్మ,కృష్ణా రెడ్డి, సౌభాగ్య లక్ష్మి,పూర్వ విద్యార్థులు సోమేశ్, భూపతి, వి.రవి,రాజు,ఆర్.రమేష్, మహేష్,సాద నరేష్, సురేందర్, సతీష్, నాగరాజు,లక్ష్మి,ఫాహీమ, ఆర్తి కౌర్,వసంత, జ్యోతి, ప్రతిభ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.





# సీఎం కప్ క్రీడాకారులకు టీ షర్టు వితరణ

**శంకరపట్నం డిసెంబర్ 15 తెలుగు వెలుగు**

సీఎం కప్ క్రికెట్ పోటీలో మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ హిసాముద్దీన్ టీ షర్టు వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య హాజరై క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.బసవయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీలకంగా సీఎం కప్ పోటీలలో వాలీబాల్,కోకో,కబడ్డీ, అట్లాంటిక్స్ గ్రామాలలోని యువతీ,యువకుల నైపుణ్యతను వెలికితీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు గాజుల శ్రీనివాస్,వంగోస్ సంపత్,గుర్రం శ్రీనివాస్,పార్టీ నాయకులు బండారు తిరుపతి,మొలంగూరి సదానందం,కొత్తపెల్లి రవి, మొహమ్మద్ చాంద్ పాషా,గుర్రం వీరస్వామి పాల్గొన్నారు.



# అస్వస్థతకు గురైన ఉస్తాద్ జాకీర్ హుస్సేన్..!

## గుండె సంబంధిత సమస్యలతో ఆసుపత్రిలో చేరిన తబలా వాద్యకారుడు

ప్రముఖ తబలా వాద్యకారుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో ఆయన శాన్ ఫ్రాన్సిస్కోలోని ఓ ఆసుపత్రిలోని ఐసీయూలో చేరారు. ఈ విషయాన్ని ఆయన స్నేహితుడు, ఫ్లూట్ ప్లేయర్ రాకేశ్ చౌరాసియా వెల్లడించారు. ఆయన గుండె సంబంధిత సమస్యలతో ఆసుపత్రిలో చేరారని.. ఐసీయూలో చేర్చినట్లు పేర్కొన్నారు. గత కొద్దిరోజులుగా ఆయన హైబీపీతో బాధపడుతున్నారని రాకేశ్ చౌరాసియా పేర్కొన్నారు. ఆరోగ్యం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తున్నది. ఈ క్రమంలో ఆయన అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ తండ్రి అల్లా రఖా సైతం ప్రముఖ తబలా వాయిద్యాకారుడే. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ 1951లో మహారాష్ట్ర రాజధాని ముంబయిలో జన్మించారు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రపంచంలోని గొప్ప తబలా వాద్యకారుల్లో ఒకరు. జాకీర్ హుస్సేన్ చిన్నతనం నుంచే తబలా వాయించడం మొదలుపెట్టారు. ఏడేళ్ల వయసులోనే తొలి ప్రదర్శన ఇచ్చారు. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.

# ప్రజలకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది...

## - మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి.

## - ఆర్భాటాల కోసం తప్ప కౌశిక్ రెడ్డి చేసింది ఏమి లేదు.

## - ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలు తీర్చడంలో విఫలం.

## కమలాపూర్ మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రణవ్

**తెలుగు వెలుగు కమలాపూర్ డిసెంబర్ 15**

ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం కొనసాగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున కమలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఆయన ఇంటి ఇంటికి వెళ్లి తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం కన్నూరు గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రుణమాఫీ,బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నమని,కమలాపూర్ మండల అభివృద్ధికి నిధులు కేటాయించామని ఎస్డిఎఫ్ నిధులతో అంతర్గత సీసీ రోడ్స్,డ్రైనేజీ వ్యవస్థకు కేటాయించామని అన్నారు.ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాల కోసం కృషి చేస్తున్నామని,ఇప్పటికే నిధులు కేటాయించామని అన్నారు.

**కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..**

అల్లు అర్జున్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని,థియేటర్ దగ్గర మహిళ మరణించినప్పుడు స్పందించని కౌశిక్ రెడ్డి ఇప్పుడు స్పందించడం విడ్డూరంగా ఉందని,పబ్లిసిటీ స్టంట్ కోసమే కౌశిక్ రెడ్డి డ్రామాలని,అందుకే లేని పోనీ అపోహలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ లో తన ఉనికి కోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని,దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి తనకు లేదని మండిపడ్డారు.ఇలాంటి చిల్లర ఆరోపణలతో రాజకీయ పబ్బం గడుపుకునే కౌశిక్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.









# ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్

## ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 16 న చలో

## అసెంబ్లీ ముట్టడి విజయవంతం చేయండి

## పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్

**తెలుగు వెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 15**

తెలంగాణ లోని అన్ని ప్రభుత్వ శాఖ లలో ఖాళీ గా ఉన్న ఉద్యోగలను భర్తి చేయాలనీ డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16 వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమం ని విజయవంతం చేయాలనీ ప్రగతిశీల యువజన సంఘ%శీ% పి వై ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ నిరుద్యోగుల కి పిలుపునిచ్చారు.స్థానిక ఆలేరు.టు మోటకొండూర్ పి వై ఎల్.ముఖ్య కార్యకర్తల తొ నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పి వై ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రము లో నిరుద్యోగ సమస్య రోజు రోజు కు తీవ్రతరం అవుతున్నది, నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని,బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖ లో 1.91 లక్షల ఉద్యోగాలు ఖాళీగానే ఉన్నాయి.అని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ నోటిఫికేషన్ ఇవ్వడం లేదని, గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ లని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తన లెక్కలో వేసుకోవడం దారుణం అని, ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ పచ్చి బుటకం అని, ప్రభుత్వం ఖాళీ ఉద్యోగం పై ఒక శ్వేత పత్రం విడుదల చేయాలనీ,ఈడబ్ల్యూఎస్. రిజర్వేషన్ వలన ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ నిరుద్యోగులు తీవ్రంగా నష్ట పోతున్నారని,ఇది బహుజన, దళిత,గిరిజన ప్రజలని మోసం చేయడమే అని,వెంటనే ప్రభుత్వం ఈ డబ్ల్యూ ఎస్, రిజర్వేషన్ ని రద్దు చేస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలి అని రాష్ట్రము లో విచ్చలవిడిగా గంజాయి,డ్రగ్స్ దొరకడం వలన యువత మత్తు కి బానిస గా మారుతున్నారన్ని, వెంటనే డ్రగ్స్ ను అరికట్టాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలి అని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16 వ,తేది న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం కి నిరుద్యోగులు వేలాది గా తరలి రావాలని నిరుద్యోగులకి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ కోశాధికారి షకిలం వెంకటేష్, నాయకులు ఆకుల కృష్ణ, ఆర్ ఉదయ్,అరుణ్ నరేష్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.




# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ పార్టీ ఆందోళన

**గార్ల డిసెంబర్ 15( తెలుగు వెలుగు)**

గార్ల మండల కేంద్రంలోని రాంపురం పాకాల యేటి వద్ద సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో రాంపురం పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని ఆదివారం ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన మా ప్రాంత ప్రజల కష్టాలు మారలేదు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దశాబ్దికాలంగా ఉద్యమాలు నిర్వహిస్తానే ఉన్నాం. కానీ ఈ ప్రాంత ప్రజల ఓటుతో గెలిచిన ఎమ్మెల్యే ఎంపీ మంత్రులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారు. ఎన్నికల సమయంలో పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇస్తున్నారు కానీ ఈనాటి వరకు కూడా హామీని.10 సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోయారు. ప్రభుత్వం మారింది సంవత్సరం కావస్తోందిఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారు కానీ ఈనాటి వరకు కూడా కన్నెతి కూడా చూడలేదు.ఈ ప్రాంతం ఇంకా పాలకుల నిర్లక్ష్యంతో వెనబాటుకు గురవుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి పాకాల యేటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.లేని యెడల ప్రజలందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోలనకు దిగుతామని హెచ్చరించాం.. ఈ కార్యక్రంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న,రాగం రమేష్, పోతుల నరసింహారావు, గుండా సుదాకర్ రెడ్డి,దూపాటి జనార్దన్,బట్టు వీరన్న,సింగు రమేష్, దార్ల నాగేష్,మాగం లోకేష్,రేగల్ల మోహన్ రెడ్డి,పున్నం వెంకన్న,చౌకాల బిక్షం,నరేష్, తదిరులు పాల్గొన్నారు.






# ఓక్ ట్రీ ఇంటర్నేషనల్ స్కూల్ 8వ వార్షికోత్సవం







### పాల్గొన్న ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రి రావు,

### ముఖ్యఅతిథిగా అపర్ణ సురభి

**శేరిలింగంపల్లి తెలుగు వెలుగు న్యూస్ డిసెంబర్ 15**

మదినగూడ లో మంజీరా లైన్ రోడ్ లో 2017లో స్థాపించబడిన ఓక్‌ట్రీ స్కూల్ ఇంటర్నేషనల్, తన 8వ విద్యాసంవత్సరాన్ని జరుపుకుంటుంది, ప్లే గ్రూప్ నుండి గ్రేడ్ 5 వరకు విద్యార్థులకు అందించబడుతుంది. పాఠశాల ప్రాజెక్ట్ - ఆధారిత కార్యాచరణ- ఆధారిత అభ్యాసాన్ని నొక్కిచెప్పే సమగ్ర పాఠ్యాంశాలను అనుసరిస్తుంది, విద్యార్థులు అభివృద్ధి చెందగల డైనమిక్ వాతావరణాన్ని సృష్టిస్తుంది. 16 సంవత్సరాల అనుభవాన్ని తీసుకువచ్చే ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రీ రావు నాయకత్వంలో, పాఠశాల ఒత్తిడి లేని వాతావరణాన్ని నిర్ధారిస్తూ విద్యా నైపుణ్యం కోసం లక్ష్యంగా పెట్టుకుంది. దాని ప్రగతిశీల విధానానికి అనుగుణంగా, పాఠశాల రాబోయే విద్యా సంవత్సరానికి మాంటిస్సోరి తరగతి గదిని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది, ఇది మరింత పెంపొందించే అభ్యాస స్థలాన్ని అందిస్తోంది. ఓక్‌ట్రీ లోని పాఠ్యాంశాలు సంతులిత విద్యను అందిస్తాయి, శాస్త్రీయ పాశ్చాత్య నృత్యం, యోగా కుంగ్‌ఫు వంటి పాఠ్యేతర కార్యకలాపాలతో విద్యావేత్తలను కలపడం. విద్యార్థులు వారి మొత్తం అభివృద్ధిని ప్రోత్సహించే ఆనందకరమైన, ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా అన్వేషించడానికి ఎదగడానికి ప్రోత్సహించబడ్డారు. డిసెంబర్ 14న, పాఠశాల తన 8 వ వార్షికోత్సవాన్ని నిర్వహించింది, ప్లేగ్రూప్ నుండి గ్రేడ్ 5 వరకు విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే ఒక శక్తివంతమైన కార్యక్రమం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపర్ణ సురభి విచ్చేశారు. పిల్లలను శ్రద్ధగా, అంకితభావంతో పెంచడం, అలాగే పిల్లల విలువలను రూపుమాపడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంత ముఖ్యమో అనే అంశంపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసిన అపర్ణ సురభి రాబోయే విద్యా సంవత్సరంలో మాంటిస్సోరి పద్ధతిని ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రిన్సిపాల్ గాయత్రీ రావు పంచుకున్నారు. ప్రిన్సిపాల్ డైరెక్టర్ గాయత్రి రావు మాట్లాడుతూ.. భవిష్యత్తులో 10వ తరగతి వరకు విస్తరించే తరగతులతో పాఠశాల ఆఫర్లను విస్తరించాలనే ఉద్దేశ్యాన్ని వెల్లడించారు. ఈ విస్తరణ అభ్యాసాన్ని మరింత మెరుగుపరచడానికి వినూత్నమైన ఆకర్షణీయమైన బోధనా పద్ధతులను తెస్తుంది. అనుభవం బలమైన పునాది సమగ్ర అభివృద్ధికి నిబద్ధతతో, ఓకే ట్రీ స్కూల్ ఇంటర్నేషనల్ రాబోయే సంవత్సరాల్లో నిరంతర విజయానికి సిద్ధంగా

# తెలంగాణషెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం స్టేట్ మెంబర్ గా ప్రణవ్ కుమార్.

**జన్నారం 15 ఆగస్టు(తెలుగు వెలుగు**



షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ స్టేట్ ఎక్యూటీవ్ మెంబర్ గా మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మగ్గిడి ప్రణవ్ కుమార్ ఎన్నికైయ్యారు. ఈ మేరకు ఆ సంఘం స్టేట్ ప్రెసిడెంట్ డీ సుదర్శన్ బాబు నుండి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మగ్గిడి ప్రణవ్ కుమార్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల సంక్షేమ కోసం ,హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని తనకు పదవిని కట్టబెట్టిన స్టేట్ ప్రెసిడెంట్ సుదర్శన్ బాబుకు, స్టేట్ జనరల్ సెక్రెటరీ దాసరి రవీందర్ కు, కోశాధికారి సత్యనారాయణలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలుతెలియజేశారు.




# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆత్మకూర్, తెలుగు వెలుగు, డిసెంబర్ 15,**

మండలం లోని నీరుకుళ్ల గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల లో 2003-2004 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం గ్రామంలోని చెన్నకేశవ దేవాలయ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వవిద్యార్థులు బాల్య స్మృతులను నెమరువేసుకున్నారు, 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడం తో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు అప్పటి ఉపాధ్యాయులు, సమ్మయ్య, బ్రహ్మయ్య, సిద్ది రాజయ్య, లక్ష్మయ్య,వెంకన్న,నిర్మల దేవి, మాధురి దేవి లను పూర్వ విద్యార్థులు పూల గుచ్చాలు ఇచ్చి , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆర్గనైజర్లుగా అర్షం రాజ్ కుమార్, పత్తిపాక చంద్ర శేఖర్, నరేష్, సి హెచ్ రాజు,నృతని రాజు, మహేందర్, రాధిక వ్యవహరించారు. ఈకార్యక్రంలో విద్యార్థులు చంద్రమౌళి, రాజి రెడ్డి, మధు రాజేష్ కన్నా, అనిల్ శ్రీకాంత్ నవత, మమత, శిరీష,స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి 25 వేల రూపాయల విరాళం

### -బి జె వై ఎమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్

### -ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా సుకోవాలి

**ఇబ్రహీంపట్నం, 15 డిసెంబర్ తెలుగు వెలుగు**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం మాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి బి జె వై ఎమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్ ఆదివారం రోజు అంబేద్కర్ కమిటీ సభ్యులకి 25 వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దొంతమోని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అంబేద్కర్ ఆ స్థాయికి ఎదగడం కోసం ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారో వాటిని భావితరాలకు తెలియచేసే బాధ్యత తీసుకోని ఆయన బాటలో నడవడానికి కృషి చేయాలన్నారు. విగ్రహ ఏర్పాటులో తనను కూడా భాగస్వామ్యుడిని చేసినందుకు సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం విగ్రహం ఏర్పాటు చేయడం కోసం కష్టపడుతున్న కమిటీ సభ్యులను అభినదించారు. విగ్రహ నిర్మాణానికి సహకారం కావాలని కోరగానే వెంటనే స్పందించి ఆర్థిక సహకారాలు అందించిన దొంతమోని నరేందర్ గౌడ్ కి అంబేద్కర్ నిర్మాణ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మంద లింగం,ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య,అంబేద్కర్ కమిటీ సభ్యులు చిన్నోళ్ల యాదయ్య,చిన్నోళ్ల జహంగీర్,గుడుగుంట్ల రమేష్,పోలే జంగయ్య,గడ్డమీద యాదయ్య,నల్లవెల్లి లక్ష్మయ్య,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



# "కానులవిందుగా జరిగిన శివ కేశవ గిరి ప్రదక్షిణలు"

**తిమ్మాపూర్ మండలం తెలుగు వెలుగు**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామం లో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం లో ఘనంగా శివ కేశవ గిరి ప్రదక్షిణలుజరగగాయి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తదనంతరం ఆలయ అర్చకులు ఆలయ ప్రత్యేకత వివరిస్తూ ప్రతి ఏటా హెూలీ పండుగ రోజు శివపార్వతుల కళ్యాణం,శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం రంగ రంగ వైభంగా జరుగుతాయి అని భక్తులు వేల సంఖ్యలో వస్తారని వివరించారు







# సింగిరెడ్డి పద్మారెడ్డిని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్..

### త్వరగా కోలుకొని ప్రజాసేవలో ఉండాలని

### ఆకాంక్షించిన కాంగ్రెస్ నాయకులు

### కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సింగిరెడ్డి పద్మారెడ్డి...

**తెలుగు వెలుగు మేడిపల్లి డిసెంబర్ 15**

బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి గత నెలలో లిఫ్ట్ ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో సింగిరెడ్డి పద్మా రెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టి పిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ డిప్యూటీ మేయర్ కొత్త రవి గౌడ్,స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లు పలువురు నాయకులు ఆదివారం నాడు సింగిరెడ్డి పద్మారెడ్డిని పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రజాసేవ కార్యక్రమాలలో పాల్గొనాలని పలువురు కాంగ్రెస్ నేతలు ఆకాంక్షించారు. తనపై ప్రేమాభిమానాలతో పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రేయోభిలాషులకు సింగిరెడ్డి పద్మారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్థిక సహాయం బియ్యం అందజేత

**తెలుగు వెలుగు ఆలేరు మండలం డిసెంబర్ 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రామ నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం చేసి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్, మాజీ ఉపసర్పంచ్ కంతి మహేందర్, మండల నాయకులు మో రిగాడి అశోక్,సముద్రాల కుమార్,గ్రామ కమిటీ సెక్రెటరీ దూడల శ్రీధర్, ప్రభాకర్, ఉపేందర్,బాలయ్య, రవీందర్, శ్రీను, పాపయ్య, ఎల్లయ్య, మల్లేశం, నర్సింగరావు,ప్రశాంత్, తిరుమలేష్, శేఖర్,రవి తదితరులు పాల్గొన్నారు.



# పాముకాటుతో యువరైతు మృతి

**తెలుగు వెలుగు ఆలూరు మండలం డిసెంబర్ 15**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో యువరైతు సత్తయ్య పాము కాటు తో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కొల్లూరు గ్రామానికి చెందిన యువరైతు బండి సత్తయ్య 45 సంవత్సరాలు తమ వ్యవసాయ బావి దగ్గర పశువులకు మేతవేయడానికి గడ్డివాము దగ్గరికి వెళ్లి గడ్డిలో చెయ్యి పెట్టి లాగడంతో పాము కుడి చేతికి మూడుసార్లు కాటు వేసింది పక్కన ఉన్నటువంటి రైతులు వెంటనే ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉంది అని డాక్టర్ చెప్పడంతో వెంటనే జనగాం ప్రభుత్వ దావకానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు అనంతరం పోస్టుమార్టం నిర్వహించారు మృతుడికి కుమారుడు భార్య ఉన్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అనాధలకు అండగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలుగు వెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండలం రేణికుంట గ్రామంలో గత 14 రోజుల క్రితం మరణించిన బర్ల బాల నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు.రోడ్డు ప్రమాదంలో బాల నరసయ్య గాయపడి మృతి చెందడం జరిగింది 15 నెలల క్రితం బాల నరసయ్య భార్య రేణుక మృతి చెందింది ఇప్పుడు బాల నర్సయ్య మృతితో వారి పిల్లలు అనాధలుగా మారారు బాలనర్సయ్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.కూతురు నికిషా కొడుకు సాత్విక్ వారికి ఇప్పుడు తల్లి తండ్రి ఇద్దరు లేరు వారి నానమ్మ గురువమ్మ ఉన్నప్పటికీ ఆమె వయోభారంతో ఇబ్బందిపడుతుంది ఆమెకు 78 సంవత్సరాలు ఇప్పుడు ఆ ఇద్దరి పిల్లల్ని చూసుకునే పరిస్థితిలో లేదు ఆ ఇద్దరు పిల్లలు ఆమెను చూసుకునే దుస్థితి ఆ పిల్లలది వారిని చూసి చలించిన ఎంఎల్ఏ తక్షణసాయంగా 10,000 రూపాయలు అందజేశారు.ఆ పిల్లలను హాస్టల్స్ లో చదివించడానికి వెంటనే డిఇఓ కి ఫోన్ చేసి పిల్లలకి తక్షణమే యాదగిరిగుట్ట హాస్టల్స్ లో సీట్లు కేటాయించాలని విన్నవించడం జరిగింది సానుకూలంగా స్పందించిన డి ఈ ఓ.హాస్టల్స్ లో చేర్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బుడిగ పెంటయ్య గౌడ్,భరత్ గౌడ్,అంకతి బాలయ్య,కేదారి గౌడ్,గౌటే లక్ష్మణ్ రేణికుంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ కుమార్,పద్మశాలి సంఘం అధ్యక్షులు బోద్దుల బిక్షపతి,గౌరవ అధ్యక్షులు రేగొండ జగన్నాథం,బొద్దుల స్వామి,రేణికుంట పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ కోరే వీరయ్య, నాయకులు నాగపురి భాస్కర్,కోరె మల్లయ్య,బుడిగే నరసయ్య,కొక్కొండ సిద్ధులు,రంగాంజనేయులు గౌడ్,నాగపూరి సదానందం, పొసుగొండ రాములు,రంగ రాములు,బుడిగ శ్రీను, పొసుగొండ ఉపేందర్,కోరే కృష్ణ,రంగ లక్ష్మణ్ ఇతర రేణికుంట గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోర్టుకు పోకుండానే కేసుల పరిష్కారం

దేశ న్యాయవితరణ విషయంలో ప్రజలకు కొన్ని ప్రగాఢమైన అభిప్రాయాలు, నమ్మకాలు ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి న్యాయం తొందరగా దొరకదు, దొరకనివ్వరు, దొరకటం లేదు, దొరికినా అది అత్యంత వెలగలది. ప్రాణాలు పోతుంటాయి.. తరాలు గడుస్తుంటాయి.. కానీ, కోర్టుల్లో దొరికేది వాయిదానే తప్ప న్యాయం కాదన్నది చాలామంది అభిప్రాయం. ఇంకా చెప్పాలంటే మనం చచ్చే వరకు కోర్టుల్లో న్యాయం దొరకదు అన్నది స్పష్టంగా వినిపించే మాట.

ప్రజల్లో ఈ రకమైన అభిప్రాయం ఏర్పడేందుకు కారణాలు లేకపోలేదు. ఇవేవో ఊసుపోకకు అనే మాటలు, అభిప్రాయాలు కావు. ఢిల్లీ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు, 30 ఏండ్ల నుంచి మూడు రోజుల కిందటి వరకు, మన కోర్టుల్లో జడ్జిమెంట్ల కోసం ఎదురుచూస్తున్న కేసులు అచ్చంగా 4.44 కోట్ల పైచిలుకు ఉన్నాయని జాతీయ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ చెబుతోంది. వీటిలో 85 శాతానికి పైగా కేసులు జిల్లా స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయట. అంతేకాదు, దేశం మొత్తం మీద 6 లక్షల కేసులు 20 నుంచి 30 ఏండ్ల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. ఇందుకు కారణాలు అనేకం.

మొత్తం పెండింగ్‌లో ఉన్నవాటిలో 1.08 కోట్ల కేసులు సివిల్ అయితే, 3.36 కోట్లకు పైగా క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పెండింగ్ లెక్కలు చూస్తే మనకు ముఖ్యంగా మూడు విషయాలు స్పష్టమవుతాయి. ఒకటి, దేశంలోని కోర్టుల్లో దినదినం కేసులు పెరుగుతున్నాయి లేదా కోర్టుల పనిభారం పెరుగుతోంది. రెండు, 30 ఏండ్ల నుంచి పేరుకుపోయిన కేసులతో పోలిస్తే క్రిమినల్ కేసులు ఒకే సంవత్సరంలో సివిల్ కేసుల సంఖ్యను దాటిపోతున్నాయి.

మూడు, దేశంలోని కోర్టుల మీద రోజురోజుకు క్రిమినల్ కేసుల భారం పెరుగుతున్నది. క్రిమినల్ కేసుల మాట అటుంచి, కోర్టుల మీద కేసుల భారం తగ్గించడానికి మనం కోర్టులకు వెళ్లకుండానే సమస్యను పరిష్కరించుకోవడానికి ముఖ్యంగా చట్టపరమైన రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి, 1996 నాటి ఆర్బిట్రేషన్ కన్సిలియేషన్ చట్టం. ఈ చట్టం 2021లో సవరణలు పొంది సివిల్ వివాదాల పరిష్కారంలో కోర్టుల ప్రమేయం పూర్తిగా తగ్గించింది. రెండోది, గత సంవత్సరం సెప్టెంబర్‌లో ప్రకటితమైన మధ్యవర్తిత్వ చట్టం, 2023.

ఇద్దరు కక్షిదారులు సుశిక్షితులైన నిపుణుల సమక్షంలో తమ సమస్యను తామే పరిష్కరించుకుని ఒక ఒప్పంద పత్రం రాసుకొని, ఆ మధ్యవర్తి సంతకం తీసుకుంటే అది మధ్యవర్తిత్వం అవుతుంది. ఆ ఒప్పంద పత్రాన్ని కోర్టు డిక్రీగా పరిగణిస్తారని మధ్యవర్తిత్వ చట్టం చెబుతోంది. అలాకాక ఇద్దరు కక్షిదారులు తమ సమస్యను సుశిక్షితులైన నిపుణులకు అప్పజెప్పి తమ తగవు తీర్చమని అడిగితే అది ఆర్బిట్రేషన్ అవుతుంది.

ఆ మధ్యవర్తులు ఇచ్చే అవార్డు కోర్టు డిక్రీతో సమానమని, దానికి కక్షిదారులు కట్టుబడి ఉంటారని, అదే తుది నిర్ణయమని ఆర్బిట్రేషన్ చట్టం, 1996 చెబుతోంది. ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తిగా 1996 నాటి చట్టానికి లోబడి జరుగుతుంది. సాధారణంగా కాంట్రాక్టులు, భూవివాదాలు, ఇన్సూరెన్స్ పాలసీలు, చిట్‌ఫండ్ వ్యవహారాలు, ఫైనాన్స్ కంపెనీలు ఇచ్చే అప్పులు, ఇండ్లు, అపార్ట్‌మెంట్లు, ప్రాజెక్టుల నిర్మాణ సమయాల్లో సంస్థలు, వ్యక్తులు ఒప్పంద పత్రాలు రాసుకుంటారు.

ఇద్దరు వ్యక్తులు లేదా రెండు సంస్థలు లేదా వ్యక్తులు, సంస్థల మధ్య ఒప్పందాలు కుదిరినప్పుడు వారి మధ్య లావాదేవీల విషయాల్లో సమస్యలు, వివాదాలు కూడా తలెత్తవచ్చు. ఈ వివాదాల పరిష్కారం ఒక ఆర్బిట్రేటర్ ద్వారా కాని, మధ్యవర్తి ద్వారా కాని పరిష్కరించుకుందామన్న క్లాజు కూడా ఆ పని ఒప్పంద పత్రంలో, కాంట్రాక్టుల్లో పొందుపరచుకొని ఆర్బిట్రేషన్ ద్వారా తగవులు తెంపుకోవచ్చు.

ఇక్కడ చాలామందికి తెలియని కిటుకు ఒకటి ఉంది. ఇలా తగవు తీర్చుకోవడానికి కాంట్రాక్టుల్లో ముందే ఒక ఆర్బిట్రేషన్ క్లాజు రాసుకోవడం లేదా అన్నాచెల్లెళ్ల మధ్య ఆస్తి తగాదాల విషయంలో వివాదం తలెత్తడం వంటి ఘటనల్లో ఆర్బిట్రేటర్‌ను నియమించుకోవాలని నిర్ణయించుకున్నా కోర్టుల ప్రమేయం అవసరమే లేదు. ఆర్బిట్రేటర్ల నియామకానికి గాని, తీర్పుల కోసం గాని కోర్టు మెట్లు ఎక్కాల్సిన అవసరం లేదు. అందులోనూ న్యాయవాదుల జేబులు నింపాల్సిన అవసరం అంతకన్నా లేదు. చట్టంలోని 11(2) సెక్షన్ ప్రకారం తమ ఆర్బిట్రేటర్లను తామే నియమించుకోవచ్చు లేదా సెక్షన్ 6 ప్రకారం మధ్యవర్తిత్వ సంస్థల సహకారంతో ఆర్బిట్రేటర్లను నియమించుకోవచ్చు.

ఆర్బిట్రేటర్ల నియామకాల్లో గాని, పరస్పర ఒప్పందంతో నియమితులైన ఆర్బిట్రేటర్ల తీర్పులో కాని కోర్టుల ప్రమేయం ఉండదు. కానీ, ఒప్పందం రాసుకున్న వ్యక్తుల్లో ఎవరైనా మానసికంగా తటస్థంగా లేకున్నా, భయపెట్టి, బెదిరించి ఒప్పందాలు రాసుకున్నా, ఆర్బిట్రేటర్లతో కక్షిదారుల్లో ఎవరికైనా సంబంధ బాంధవ్యాలు ఉన్నా, లేదా వారి మధ్య వాణిజ్య, వ్యాపారపరమైన లావాదేవీలు ఉన్నా, అడిగినదానికి బదులుగా మరొక అవార్డు ఇచ్చినా, ఆ అవార్డులను సెక్షన్ 34(2) కింద కోర్టులు తోసిపుచ్చవచ్చు. అంతకుమించి ఆర్బిట్రేషన్ అవార్డులను ప్రశ్నించే హక్కులు కోర్టులకు లేవు. కోర్టు బయటే కొట్లాటలకు చెక్ పెట్టడానికి, కోర్టు జడ్జిమెంటుతో సమానమైన నిర్ణయాలు ప్రకటించడానికి, కోర్టుల కన్నా అతిశీఘ్రంగా, సులువుగా, చవకగా వివాదాలు పరిష్కరించుకోవడానికి సెక్షన్ 29(ఏ) ప్రకారం సెక్షన్ 23(4)కి లోబడి 12 నెలల్లో ఆర్బిట్రేషన్ అవార్డు ప్రకటించాల్సి ఉంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపుల మద్దతు

## హుజూర్ నగర్ లో త్వరలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు

**తెలుగు వెలుగు న్యూస్ హుజూర్నగర్**

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపుల మద్దతు ఉంటుందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోల నాగేశ్వరరావు, శాసనాల నాగ సైదయ్య, కామిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన మున్నూరు కాపు సమావేశంలో వారు మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన విధంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపు సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తిగత స్వార్థంతో కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని, వ్యక్తిగత ప్రయోజనాల కన్నా మున్నూరు కాపు సంఘ ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. మున్నూరు కాపులు రాజ్యాధికారం సాధించేందుకు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మున్నూరు కాపు మిత్రులు పనిచేయాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం మున్నూరు కాపులు నిరంతరం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మున్నూరు కాపులకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కీలకమైన పదవులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రంలో , రాష్ట్రంలో మంత్రులుగా మున్నూరు కాపు ఎంతో మందికి పదవులు ఇచ్చిందని, పార్లమెంటు, రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్రంలోని ఇతర కులాలకు ఏర్పాటు చేసిన విధంగానే మున్నూరు కాపులకు కార్పొరేషన్ ప్రకటించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ మున్నూరు కాపులకు న్యాయం చేస్తున్న నమ్మకం ఉన్నదని అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, సహకార సంఘం ఎన్నికల తో పాటుగా మున్సిపల్ ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి మున్నూరు కాపులు మద్ధతు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ గా పుంజాల అలేఖ్య, ప్రభుత్వ విప్ గా ఆది శ్రీనివాస్ కు అవకాశం కల్పించి సముచిత స్థానం కల్పించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులకు నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించనున్నదని తెలిపారు. లిహుజూర్ నగర్ లో త్వరలో నియోజకవర్గ స్థాయిలో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆత్మీయ సమ్మేళనంకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి దంపతులను ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. మున్నూరు కాపుల అభివృద్ధికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎంతో కృషి చేశారని తెలిపారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కాసర్ల నాగేశ్వరరావు, ఆవుల వెంకటయ్య, కడియం శ్రీనివాసు, కాల్వ లక్ష్మయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరరావు, కాలవ చిన్న వెంకటేశ్వరరావు, ఆవుల సతీష్, అమరోజు గోపయ్య, ఎలిశెట్టి వెంకటేశ్వరావు, తోట నరసింహారావు పాల్గొన్నారు.



# మాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

**ఇబ్రహీంపట్నం, 15 డిసెంబర్ తెలుగు వెలుగు**

రంగారెడ్డి జిల్లా, మాల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నిర్మాణ ఏర్పాటుకై యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రూ 1,00,116/- లు ( ఒక లక్ష వంద పదహారు రూపాయలు)ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్ అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మందలింగం ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య పోలే జంగయ్య గడ్డమీద యాదయ్య నల్లవెల్లి లక్ష్మయ్య మాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పిసీసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్ జన్మదిన సందర్భంగా పేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణి

**తెలుగు వెలుగు బ్యూరో కోరుట్ల న్యూస్ (డిసెంబర్ 15)**

కోరుట్ల పట్టణం లోని సాయిబాబా గుడి ఆవరణలోని, పేదలకు మధు యాష్కి గౌడ్ జన్మదిన సందర్భంగా బి సి సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ అధ్వర్యం లో దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మధు యాష్కి గౌడ్ తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర వహించారని, అన్నారు.ఉద్యమ సమయంలో పార్లమెంట్ లోపల, బయట అనేక పోరాటాలు చేసారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై కృషిచేసి, ఆనాటి పెద్దలను ఒప్పించి తెలంగాణ బిల్లును ఆమోదింపజేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించారాని అన్నారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజాం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్,, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మెట్పల్లి బ్లాక్ అధ్యక్షుడు మహేందర్ రెడ్ట్, జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పోతుగంటి శంకర్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు లింబాద్రి,ఎడ్ల రమేష్,సంగని శంకర్,అయిలి గణేష్ రెడ్డి,సురకంటి అరుణ్ రావు, కొత్తపల్లి శంకర్, మంద వెంకటేష్, ముంజరాజం, జనిల్, పరశు తుకారం,తదితరులు పాల్గొన్నారు



# రైతులపై దాడికి నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**నేరేడుచర్ల, డిసెంబర్ 15 (తెలుగు వెలుగు)**

రైతులపై దాడికి నిరసనగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆదివారం నేరేడుచర్లలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రైతు సంఘం నాయకుడు అంబటి బిక్షం, హుజూర్నగర్, కోదాడ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య మాట్లాడుతూ శనివారం ఢిల్లీలో రైతుల మీద బయోగ్యాస్ తో దాడి చేయడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పి వై ఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్, పిఓడబ్ల్యు నియోజకవర్గ అధ్యక్షురాలు సిహెచ్ లక్ష్మి ప్రధాన కార్యదర్శి పావని, పిడిఎస్ నియోజకవర్గ నాయకుడు వినయ్ కుమార్ టి యు సి ఐ నియోజకవర్గ నాయకులు రజాక్, నాగేంద్ర, యాదగిరి, లక్ష్మయ్య, దేవయ్య లక్ష్మమ్మ,పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

**తెలుగు వెలుగుఆలేరు మండలం డిసెంబర్ 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నందగంగేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ నరేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జాంగిర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు మురళి సీనియర్ నాయకులు మల్లయ్య, హనుమంతు, రాజు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# మీ వెంటే నేనుంటా







### తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 6వ మహాసభలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
### ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి
### ఉపాధ్యాయ సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి
### సంవత్సరం గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వం
### మీ వెంట ఏ ఉద్యమానికైనా నేను సిద్ధం....ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**తెలుగు వెలుగు, షాద్ నగర్, డిసెంబర్ 16**

ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించడానికి ఉపాధ్యాయులు చేసే ఏ ఉద్యమానికైనా నేను నా వైపు నుంచి సహాయ సహకారాలు అందిస్తానని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కృతమయ్యే వరకు ఉపాధ్యాయుల వెంట పోరాటం చేస్తానని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా 6వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి ఫెడరేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఉపాధ్యాయ ఐక్య ఫెడరేషన్ సభ్యులకు మెమెంటోలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు అత్యంత గొప్ప ప్రతిభావంతులని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులదేనని అలాంటి ఉన్నత స్థానంలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసిన అన్ని సబ్జెక్టులకు సరిపోవు ఉపాధ్యాయులు లేరని, ఉపాధ్యాయులను నియమిస్తానని ప్రభుత్వం సంవత్సరం గడిచిన ఇప్పటివరకు నిర్లక్ష్యం చేస్తుందని, ఉపాధ్యాయులను నియమించకుంటే పాఠశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత ఎక్కువ శాతం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. సరియైన మౌలిక వసతులు లేని పాఠశాలల్లో ఒకవైపు విద్యార్థులు ఉంటే ఉపాధ్యాయులు లేక, మరొక వైపు ఉపాధ్యాయులు ఉంటే విద్యార్థులు లేక విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని, పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు అన్ని రకాల వసతులు కల్పించాలని పాఠశాలల్లో ఏ ఏ రకాల అవకాశాలు ఉంటే బాగుంటాయో వాటన్నింటినీ తెలుసుకొని అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులపై పని ఒత్తిడి ప్రారంభించొద్దని, పని ఒత్తిడి భారం పెరిగితే ఉపాధ్యాయులు సరిగ్గా పనిచేయలేరని, పని ఒత్తిడి భారం లేకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తే ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులలో ఉత్తీర్ణత శాతం పెంచి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తెస్తారని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుంటే వారు చేసే ఏ ఉద్యమానికైనా వారి వెంటే నేను సిద్ధం అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ నరేందర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేళ్ల బాయి తండాలో ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

### విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
### తండావాసుల సాదర ఆహ్వానం, ఎమ్మెల్సీ కి సన్మానం
### ప్రతిష్ట సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**తెలుగు వెలుగు, షాద్ నగర్, డిసెంబర్ 16**

ఫరూక్ నగర్ మండలంలోని మేళ్లబాయి తండాలో ఈరోజు ఆంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని తండావాసులు సాదరంగా ఆహ్వానించి, ఆయనను సత్కరించారు. విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నూతనంగా ప్రతిష్టించిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి వేద పండితులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ దంటూ, ఎక్కడో గ్రామాలకు సుదూరంగా ఉండే తండాలలో దేవాలయాలను ఏర్పాటు చేసుకోవడం, విగ్రహాలను ప్రతిష్టించి తమ భక్తి ప్రపత్తులను చాటుకోవడం, తమ తండాల అభివృద్ధికి తామే పాటుపడడం చాలా సంతోషాన్నిస్తుందని, అందరూ ఇలాగే ఐకమత్యంగా ఉండి తమ తండాల అభివృద్ధిలో ముందుండాలని ఆ భగవంతుని ఆకాంక్షించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నేనావత్ దేవి హన్య నాయక్, సర్పంచ్ రవి సుగుణ, బిఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్, తదితర నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో సర్కారీ విద్య ఆగం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తాము అధికారంలోకి వస్తే తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు మాట తప్పింది. ఆ పార్టీ గద్దెనెక్కి ఏడాది దాటినా ఇచ్చిన వాగ్దానాల అమలు దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ ఏడాది కాలంలో విద్యారంగం పూర్తిగా తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. కనీసం విద్యాశాఖ మంత్రి కూడా లేకపోవటంతో సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. విద్యా కమిషన్‌ను నియమించి, తూతూ మంత్రం గా సమీక్షలు చేసిన సర్కార్ ప్రకటనలకే పరిమితమైంది.

ప్రత్యేక చట్టం తీసుకొచ్చి ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలలో ఫీజులను నియంత్రిస్తామని కాంగ్రెస్ చెప్పింది. కానీ, నేడు రాష్ట్రంలో ఎల్‌కేజీ విద్యార్థులకు కొన్ని కార్పొరేట్ పాఠశాలలు రూ.6 లక్షల వరకు ఫీజు దండుకుంటున్నాయి. విద్యను వ్యాపారంగా మారుస్తున్న ఇలాంటి కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలపై చర్యలు చేపట్టకపోగా వారి దోపిడీకి పరోక్షంగా సహకరిస్తుండటం శోచనీయం.

తొలి ఏడాదిలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ ఆ హామీని నిలబెట్టుకోలేదు. విద్యారంగానికి 7.75 శాతం నిధులను మాత్రమే కేటాయించిన పాలకులు.. బడ్జెట్ పెంచకుండా తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా ఎలా మారుస్తారో సమాధానం చెప్పాలి. ప్రతి మండలంలో అధునాతన సౌకర్యాలతో కూడిన ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాలలను నెలకొల్పుతామని కూడా హామీ ఇచ్చారు. కానీ, తొలి ఏడాదిలో కొన్ని నియోజకవర్గాల్లో పాఠశాలల నిర్మాణానికి భూమి పూజ చేసి చేతులు దులుపుకొన్నారు.

మండలానికో పాఠశాలను ఏర్పాటుచేస్తామని చెప్పి నేడు కొన్నిచోట్ల ప్రచార ఆర్భాటంతో భూమి పూజలు చేయడం విడ్డూరం. కొడంగల్, మధిర నియోజకవర్గాల పరిధిలో ఇంటిగ్రేటెడ్ గురుకులాలను పైలట్ ప్రాజెక్టులుగా ప్రారంభించి, ఈ తరహాలోనే అన్ని మండలాల్లో విద్యాసంస్థలను ఏర్పాటుచేస్తామని పాలకులు చెప్పారు. కానీ, ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. పాత గురుకులాలనే ఇంటిగ్రేటెడ్ గురుకులాలుగా పేరు మారుస్తుండటం ఖండనీయం. రాష్ట్రంలోని 662 గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వాటికి సొంత భవనాలు నిర్మించకపోగా, అద్దె చెల్లించకపోవడంతో కొన్నిచోట్ల యజమానులు తాళాలు వేసిన ఉదంతాలను మనం చూశాం.

స్కాలర్‌షిప్‌లు పెంచుతామని చెప్పి అసలే ఇవ్వడం లేదు. ప్రైవేట్ కళాశాలలు మూతబడే పరిస్థితికి తీసుకొచ్చారు. ఈ పథకంపై ఆధారపడి 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు చదువుతున్నారు. రూ.8 వేల కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోవడంతో వారి చదువులు అగమ్యగోచరంగా మారాయి. విద్యాసంస్థల్లో ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేస్తామన్న హామీ కూడా అటకెక్కింది. విద్యార్థులకు ఇస్తామన్న రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రస్తావనే లేదు. ఉచిత ఇంటర్నెట్, ఫైబర్ నెట్ ఏర్పాటుపై చర్చే జరగడం లేదు.

మూతబడిన పాఠశాలలను తిరిగి తెరుస్తామని చెప్పి అందుకు భిన్నంగా పాఠశాలలను మూసివేయడం శోచనీయం. జీరో స్కూల్ పేరుతో 1,899, పది మందిలోపు విద్యార్థులున్నారని 4,314.. ఇలా మొత్తం 6,213 పాఠశాలలు శాశ్వతంగా మూసివేసే కుట్రలు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో ప్రైమరీ పాఠశాల, రెవెన్యూ గ్రామాల్లో అప్పర్ ప్రైమరీ పాఠశాల, హైస్కూల్, మండలానికో జూనియర్ కళాశాల, నియోజకవర్గానికో డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రాల్లో పీజీ కళాశాలల ఏర్పాటుచేస్తామన్న వాగ్దానం నెరవేరలేదు. ఆంగ్ల మీడి యం అమలుచేస్తామన్న హామీని రేవంత్ సర్కార్ మర్చిపోయింది.

మరో వైపు కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన నూతన విధానాన్ని రాష్ట్ర సర్కార్ పరోక్షంగా అమలుచేస్తున్నది. స్కూల్ కాంప్లెక్స్‌ల తరహాలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల ఏర్పాటు, ప్రాథమిక విద్యలో అంగన్వాడీల విలీనం, అప్పర్ ప్రైమరీ పాఠశాలల మూసివేత, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు తదితర అంశాలను పరిశీలిస్తే ఈ విషయం అవగతమవుతుంది. స్కిల్ వర్సిటీకి పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రను చైర్మన్‌గా నియమించడం, అదానీ, కృష్ణారెడ్డి లాంటివారి నుంచి వందల కోట్లు విరాళాలు తీసుకోవడాన్ని చూస్తుంటే కార్పొరేట్ శక్తులకు విద్యను అప్పజెప్పే కుట్రలు జరుగుతున్నట్టు అనిపిస్తున్నది.

పరిశోధనలు చేసే విద్యార్థులకు నెలకు రూ.10 వేల ఫెలోషిప్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఆ మాట కూడా తప్పారు. ఇదిలా ఉంటే ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో యూనివర్సిటీల ఏర్పాటు ప్రక్రియ కార్యరూపం దాల్చలేదు. విద్యారంగం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఇచ్చిన 24 హామీల్లో ఒక్కటి కూడా అమలుకాకపోవడం దారుణం. భవిష్యత్తు ప్రణాళికలు లేకపోవడం, విద్యాశాఖకు కనీసం మంత్రిని కూడా నియమించకపోవడం ఆందోళనకరం.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని నిలిపివేయడం మూర?పు ఆలోచన. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అమలుకావడం లేదు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన నాటి నుంచీ విద్యార్థులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. జీతాలు ఇవ్వకపోవడంతో వంటకార్మికులు ఆందోళనలు చేశారు. అగ్రికల్చర్, ఉద్యానవన యూనివర్సిటీల భూములను హైకోర్టుకు కేటాయించడాన్ని తప్పుబడుతూ విద్యార్థులు రోడ్డెక్కారు.

గురుకులాల్లో అశాస్త్రీయ సమయపాలన నిర్ణయాన్ని విరమించుకోవాలని, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో అతిథి అధ్యాపకుల తొలగింపును వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. అంతేకాదు, ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు మరణించడం బాధాకరం. నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టకపోవడంతో ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయి. ఇలా అనేకరకాలుగా రాష్ట్రం లో విద్యార్థులు నిత్యం పోరాడుతూనే ఉన్నారు. ప్రజాపాలన అని పదే పదే చెప్పుకొనే కాంగ్రెస్ సర్కార్ విద్యారంగానికి ఎలాంటి భరోసా ఇవ్వలేదు. రాష్ట్రాభివృద్ధిలో అత్యంత ప్రాధాన్యం ఉన్న ఈ రంగాన్ని హస్తం సర్కార్ విస్మరించింది. ఇదిలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు.

# ఇది కదా ఐలమ్మ ఆశయం!



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావడంతో ఇటీవల ఘనంగా విజయోత్సవాలు జరుపుకొన్నది. అధికారంలోకి రాగానే చే(ఆరు) గ్యారెంటీల అమలుపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ సర్కార్ వాటిలో ఒక్కటి, రెండు మాత్రమే, అవి కూడా అరకొరగా అమలుచేసింది. దీంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది.

పాలకులం కాదు, సేవకులమని కాంగ్రెస్ నాయకులు మొదటినుంచీ చెప్తున్నారు. తమది ప్రజా పాలన అని చెప్తూ ప్రజాదర్బార్‌లు కూడా నిర్వహించారు. ఇది ప్రజాపాలనకు నిదర్శనమని వందిమాగధులు వంత పాడుతున్నారు. ముఖ్యమంత్రి కూడా ప్రజల్లో కాంగ్రెస్‌ప్రాబల్యం తగ్గకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నా రు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం న్యూయార్క్ వలె మారబో తున్నదని ప్రకటించారు. అంతేకాదు, మన దేశంలోని రాష్ట్రాలతో కాదు, ఇతర దేశాలతో తాము పోటీ పడుతున్నామని కూడా సెలవిచ్చారు. గత ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ల ద్వారా 55 వేల ఉద్యోగాలు భర్తీచేసి అపాయింట్‌మెంట్ ఆర్డర్లకు ఎల్బీ స్టేడియాన్ని అడ్డాగా మార్చారు. అయితే, మాటలు చెప్పడం సులువే, అమలు, ఆచరణే కష్టం.

చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ఆమె మనమరాలును నియమిస్తున్నామని సీఎం ప్రకటించారు. ప్రతిష్టాత్మక కోఠి మహిళా కళాశాలకు ఐలమ్మ పేరు పెట్టడం ఆమెకు నిజమైన నివాళి అని ముఖ్యమంత్రి చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు ఇది కొంతవరకు ఊరటే. దొరల గడీలను బద్దలుకొట్టి, పెత్తం దారీతనానికి పాడె కట్టిన ధీరవనిత ఐలమ్మ. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆమె పోరాడారు. భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యంతో పోరు సలిపారు. ఐలమ్మకు కావాల్సింది పేరు కాదు, వట్టి హామీలు, మాటల గారడీతో ఈ వర్గాలను మభ్యపెట్టడం అసలు కానే కాదు, ఆయా వర్గాలకు భూములు పంచి, జీవనోపాధి కల్పించి వారి సామాజిక హోదాను పెంచడమే ఐలమ్మ సంకల్పం. అయితే, ఈ వర్గాల బలహీనతలను సొమ్ము చేసుకొని అసలైన అధికారాన్ని భూస్వాములైన పెట్టుబడిదారులు అనుభవిస్తున్నారు. భూమిని పునఃపంపిణీ చేయడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించవచ్చు. తద్వారా భూ యాజమాన్యంలో ఉండే అసమానతలను రూపుమాపవచ్చు. అందుకే, 'ఒట్టి మాటలు కట్టిపెట్టవోయి గట్టిమేలు తలపెట్టవోయి' అన్న గురజాడ మాటల సాధన చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. అదే ఆమె ఆశయం కూడా.

1948 సెప్టెంబర్‌లో భారత్‌లో తెలంగాణ విలీనమైనప్పటికీ, ఎస్టేట్ల చట్టం రద్దయినప్పటికీ, 1973లో అప్పటి కాంగ్రెస్ సర్కార్ భూ పంపిణీ చట్టాన్ని తీసుకువచ్చి, 1975లో ఆ చట్టాన్ని అమలుచేసింది. ఈ రెండేండ్లలో భూస్వాములందరూ తమ భూములను బినామీ పేర్లపై మార్చుకున్నారు. తద్వారా చట్టాల పరిధిలోకి భూములు రాకుండా తప్పించుకున్నారు. దీనికి అప్పటి అధికార, ఉద్యోగ యంత్రాంగం తోడ్పడింది. ప్రస్తుతం పట్టణ భూ పంపిణీ చట్టాలను పూర్తిగా రద్దుచేశారు. దీంతో కొంతమంది భూస్వాములు వందల ఎకరాలను ఆక్రమించి ఫ్యాక్టరీలు, ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకొని భూమిని అట్టిపెట్టుకున్నారు. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. ఇది పాతకాలం నాటి జమిందారీ వ్యవస్థను తలపిస్తుంది. ధరల నిర్ణయంతో పాటు, భూముల కేంద్రీకరణ అంశం ఈ కార్పొరేటీకరణలో ప్రధానంగా ముందుకువచ్చింది. దీన్ని సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు కూడా తీసుకువచ్చాయి.

తెలంగాణలో ఎస్సీలు సుమారు 14.28 శాతం మంది ఉన్నారు. బీసీలు 40 శాతానికి పైగా ఉన్నారు. ఇతర బలహీనవర్గాలు 20 శాతం వరకు ఉండవచ్చు. మొత్తంగా ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల జనాభా 75 శాతం వరకు ఉంటుంది. కానీ, వీరిలో 29.97 శాతం మంది చేతుల్లో అసలు భూమే లేదు. అయితే, మిగిలిన 45 శాతం మంది చేతుల్లో 30 శాతం సేద్యపు భూమి మాత్ర మే ఉన్నది. మిగిలిన 70 శాతం సేద్యపు భూమి 25 శాత మే ఉన్న భూస్వాముల చేతుల్లో ఉన్నదని సెస్సు ఒక అధ్యయనంలో వెల్లడించింది. ఇది భూస్వామ్య వ్యవస్థను పరిరక్షించడమే.

ప్రపంచంతో పోటీ పడాలంటే దక్షిణ కొరియాలో మాదిరిగా భూ గరిష్ఠ పరిమితిని ఏడున్నర ఎకరాలుగా నిర్ణయించాలి. చైనా వలె 17 రోజుల్లో భూ పంపిణీ చట్టాలను అమలుచేయండి. మన దేశంలో పంచిన మొత్తం భూమిలో ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే 20 శాతం పంచా రు. మన రాష్ట్రంలో వామపక్ష సిద్ధాంతాలకు కాలం చెల్లకుండా ఉండాలంటే భూ పంపిణీపై పోరాటం చేయాలి. అదే చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. భూ పంపిణీ చేసి సామాజిక తెలంగాణ తేవాలి. అప్పుడే ఐలమ్మ ఆశయం నెరవేరుతుంది.

# బీద మైనార్టీలకు మదరసాలు దోహద పడతాయి

## – ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్

**రామచంద్రపురం : డిసెంబర్ 15, తెలుగు వెలుగు:**

ముస్లిం మైనార్టీలలో నిరుపేద పిల్లల విద్యాభ్యాసానికి, జీవన శైలి పై అవగాహన పెంపొందించేందుకు మదర్సాలు దోహదపడతాయని ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ ఖదీర్ అన్నారు.

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ మదరసా లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్ని ఉన్నతమైన విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడానికి తమ వంతు సహకారం అందిస్తూ,సమాజ శ్రేయస్సుకు బాటలు వేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ , టీపిసిసి సెక్రెటరీ షేక్ అబ్దుల్ గని, ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్, అబ్దుల్ ఖయ్యూం,మహమ్మద్ సాబీర్, సయ్యద్ ఇర్ఫాన్, ఇలియాస్, శ్యాం కుమార్, శ్రీకాంత్, అజీమ్,కరీం తదితరులు పాల్గొన్నారు.








# ఎమ్మెల్యే జీఎస్సార్ ఆశీస్సులతో మొగుళ్ళపల్లికి 108 సేవలు

**తెలుగు వెలుగు మొగుళ్లపల్లి మండలం:**



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో మొగుళ్ళపల్లి మండల ప్రజలకు 108 సేవలు అందుబాటులోకి వచ్చాయని, గత కొన్నేళ్ళుగా మొగుళ్లపల్లి మండల ప్రజలకు 108 సేవలు అందుబాటులో లేని కారణంగా మండలంలోని ప్రజలు ప్రమాదాల బారిన పడినప్పుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవారని, మరికొందరు ఆర్థికలేమిటో ప్రాణాలను కోల్పోయేవారని, దీంతో మండల ప్రజల సౌకర్యార్థం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మొగుళ్ళపల్లి మండల ప్రజల మీద ఉన్న ప్రేమతో 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం రోజు భూపాలపల్లిలో జరిగిన మంత్రుల పర్యటనలో 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. కాగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## - రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత

**పటాన్చెరు : డిసెంబర్ 15,తెలుగు వెలుగు:**

ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల గ్రామానికి చెందిన భోగయ్య కుమారుడు శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స కోసం మంజూరైన 2 లక్షల 50వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఆదివారం ఎంఎల్ఏ జిఎంఆర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు.



# 2వ విడత గొర్ల పంపిణీ కై నగదు బదిలీ 2 లక్షల రూపాయలు అమలు చేయాలి.

## జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య.

## గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 19 చలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ.

**తొర్రూరు డిసెంబర్ 15 (తెలుగు వెలుగు):**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని.. గత ప్రభుత్వ హయాంలో మొదటి విడత పంపిణీలో జరిగిన అవకతవకలకు అవినీతికి తావు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేసే విధంగా హామీని అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో జీఎంపీఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకై ధర్నా కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ డిసెంబర్16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో గొర్ల పెంపకం దారుల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో గొర్ల పంపిణీ కై ప్రత్యేక చర్య తీసుకొని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలన్నారు సంక్షేమానికి కావాల్సిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత కట్టిన డీడీలను తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. అప్పులు తెచ్చి డీడీలు కట్టిన గొల్ల కురుమలు ఎంతో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రమాదాలలో ప్రతిరోజు వందల అది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం అందడం లేదని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గొర్రెలు మేకలు అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే నెట్టలమదు మరియు తదితర మందులు సరఫరా చేయాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని రెండో విడత



పంపిణీ చేస్తానన్న హామీ లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని... నగదు బదిలీ చేస్తేనే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీని తక్షణమే ప్రభుత్వం నగదు బదిలీ చేసి హామీని నిలబెట్టుకోవాలని లేని యెడల ఇందిరా పార్కు వద్ద ధర్నానే కాదు రానున్న రోజుల్లో గొల్ల కురుమల అందరిని ఐక్యం చేసి ప్రజాభవన్ ముట్టించడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. చర్లపాలెం సొసైటీ అధ్యక్షులు గజ్జి మల్లయ్య, ఎద్దు మహేష్, గాజు చంద్రశేఖర్, గజ్జి యాకయ్య, తండ నరేష్, గజ్జి బీమయ్య, గజ్జి మురళి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవల్లి సేవా సంస్థ లోగోను ఆవిష్కరించిన మంత్రి పొన్నం

**కరీంనగర్, తెలుగు వెలుగుడిసెంబర్,15**

శ్రీవల్లి సేవా సంస్థ లోగోను రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఆలయాల్లో భక్తులకు వివిధ రకాల వాలంటరీ సేవలు అందించే ఉద్దేశంతో ఏర్పాటైన శ్రీవల్లి సేవా సంస్థ ఆశయాలను ఆయనకు కొనియాడారు. భక్తులకు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు సంస్థ కృషి చేయాలని మంత్రి నిర్వాహకులను కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రముఖ ఆలయాలలో ఆధ్యాత్మిక ఉత్సవాల సందర్భంగా శ్రీవల్లి సేవా సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా అందిస్తున్న సేవలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ నిర్వాహకులు మల్లెబోయిన పుష్పలత, సాకుంట పద్మ, పెందోటలలిత, భార్గవి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




# అయ్యప్ప భక్త సమాజం ఎటు పోతుంది?

## వ్యక్తుల మధ్యన మనస్పర్థలతో రెండు వర్గాలుగా చీలిందా? ఆధిపత్య పోరులో సామాజిక వర్గాలదేనా ప్రధాన బాధ్యత

**తెలుగు వెలుగు, షాద్ నగర్, డిసెంబర్ 16**



కులమతాలకతీతంగా అయ్యప్ప స్వామి మాలలు వేసుకుని, భాహ్య బంధాలను మండలం రోజులు విడనాడి, ఆ కులము ఈ కులము అని తేడా లేకుండా మనదంతా అయ్యప్ప స్వామి కులం అనే రకంగా ఎన్ని పనులు చేసుకున్నప్పటికిని అన్ని పనులలో స్వామి స్మరణ ధ్యేయంగా, మనసు నిండా స్వామిని ఉంచుకుని ఒక పూట భోజనం చేస్తూ, రెండు పూటల సన్నిధానంలో పూజలు చేస్తూ ఎక్కడ పడిపూజ జరిగితే అక్కడికి వెళ్లి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామిని సేవించి అయ్యప్ప భక్తులు రెండుగా చీలిపోతున్నారేమోనని పట్టణ ప్రజల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. దీనికి కారణం లేకపోలేదు, ఒకప్పుడు సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో అంతా ఒక్కటే అని నడుచుకున్న స్వాములు ఈరోజు రెండుగా విడిపోయి ఒక వర్గం ఒక దగ్గర మరొక వర్గం ఇంకొక దగ్గర అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఇందుకు తావిస్తుంది. భగవత్ సాన్నిధ్యంలో కఠోర కఠిన దీక్షలు చేస్తున్న ఈ స్వాముల మెదడులలో ఇలాంటి ఆలోచనలు ఎందుకని, స్వామి ఒక్కడైనప్పుడు భక్తులు ఒక్కటి కాకూడదా అని ఆలోచిస్తున్నారు. రెండుగా చీలి రెండు చోట్లలో అన్నదానాలు ఏర్పాటు చేయడం వలన స్వాముల లో కూడా ఎక్కడికి వెళ్లాలో తెలియని సందేహ పరిస్థితిలో ఉన్నారు. అన్నదానాలకు కూడా ముందుకు వచ్చే దాతలు ఇక్కడ ఇస్తే అక్కడ నిష్ఠూరకం అవుతామని, అక్కడ ఇస్తే ఇక్కడ నిష్టూరమవుతామని వెనకడుగులు వేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. ఇదంతా పరిశీలిస్తే అయ్యప్ప స్వాముల లో కూడా సీనియర్ జూనియర్ అనే ఆలోచనలు ఉన్నట్లు అనిపిస్తుంది. ఏది ఏమైనాప్పటికిని ప్రస్తుతం సంతోషపడే విషయం ఏమిటంటే మహా పడిపూజ కార్యక్రమం మాత్రం ఒక్కసారి నిర్వహిస్తున్నారు. రాబోవు కాలంలో ఇలాగే జరిగితే పట్టణ ప్రజలు రెండు మహా పడిపూజ కార్యక్రమాలు చూడవలసి వస్తుందో ఏమో. ఒక దగ్గర ఒకే సామాజిక వర్గానికి చెందినవారు తమ ఆధిపత్యాన్ని చలాయిస్తున్నారని అపోహ ప్రజల్లో ఉండనే ఉందని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. ప్రతి నాలుకకు ఒక రుచి, ప్రతి పుర్రెకో బుద్ధి లాగ అయ్యప్ప స్వాముల పరిస్థితి కూడా ఒక్కతాటిపై కాకుండా, రెండు వర్గాల పోరుగా లేకుండా అంతా సామరస్యంగా కలిసిపోయి మనమంతా ఒకటే భక్త సమాజం అనే విధంగా అందరి మనసుల్లో మెదలాలని ఆ రకంగా ఆ అయ్యప్ప స్వామి అందరినీ ఆశీర్వదించాలని పట్టణ ప్రజలు అయ్యప్పను వేడుకుంటున్నారు. ఏది జరిగినా అంతా మన చేతుల్లోనే ఉంటుంది అది మంచైనా లేక చెడైనా స్వామియే శరణమయ్యప్ప

# విజయపురి కాలనీ ఫేస్2 నూతన కార్యవర్గం ఎన్నిక.... అధ్యక్షుని గా ప్రశాంత్ రెడ్డి ..

**తెలుగు వెలుగు మేడిపల్లిడిసెంబర్ :15**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విజయపురి కాలనీ ఫేస్ 2 లో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా టి. ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు సిచ్. కుమార్ యాదవ్,ప్రధాన కార్యదర్శి ఎ. రాజ్ మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి కె. బాలకృష్ణ, కోశాధికారి టి. రాజేందర్,గౌరవ అధ్యక్షులు పి. భూపాల్ రెడ్డి,ముఖ్య సలహాదారులు గా ఎ.ప్రతాప్ రెడ్డి, సిచ్. నరసింహ రెడ్డి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు టి. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గ ఎన్నికకు సహకరించిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. నా పై నమ్మకం తో గెలిపించిన మీ సహాయసహకారాలు మరవనని తెలిపారు.కాలనీ అబివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాలనీ సమస్యల కోసం అందరం కలసి కట్టుగా ముందుకు సాగుదమని ఎలాంటి సమస్యలు ఉన్న, ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరించటానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.



# “పాటల పల్లకిలో 32 గంటల దగా పడ్డ కళాకారుల డప్పుల మోత”

## ఈ నెల 12-13 వ తేదీలలో తెలంగాణ ప్రజా కవి-గాయకులు నేర్నాల కిషోర్, తెలంగాణ నిరుద్యోగ “పాటల పల్లకిలో 32 గంటల దగా పడ్డ కళాకారుల డప్పుల మోత”

**జన్నారం 15 డిసెంబర్(తెలుగు వెలుగు)**

ఈ నెల 12-13 వ తేదీలలో తెలంగాణ ప్రజా కవి-గాయకులు నేర్నాల కిషోర్, తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనువోజు వెంకన్నఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం,బాగ్ లింగంపల్లి లో పాటల పల్లకిలో 32 గంటలు దగా పడ్డ కళాకారుల డప్పుల మోత కార్యక్రమాన్ని నిర్వహించి తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాల నిరుద్యోగ కళాకారుల 10 సంవత్సరాల గోసలు,తెలంగాణ ఉద్యమంలో కవుల-కళాకారుల ప్రాముఖ్యతను,గత ప్రభుత్వంలో కళాకారులకు జరిగిన అన్యాయాలను తమ పాట ,మాటరూపంలో వివరిస్తూ కన్నీరు కారుస్తూ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యధితిగా సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ హాజరై కళాకారుల పక్షాన నిలబడి ప్రభుత్వం,రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెల్లి కళాకారులకు ఉద్యో గాలిచ్చి న్యాయం చేయాలని విన్నవిస్తానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో”తెలంగాణ ఉద్యమ ధూంధాం”కళాకారులు లింగంపెల్లి రాజలింగంమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మా ఆటా-పాటల ద్వారా ప్రజల్ని చైతన్య పరిచామని,ఉద్యమానికి ఊతమిచ్చమన్నారు,,,గత ప్రభుత్వం తమకు అన్యాయం చేసిందని ఇప్పుడు ఈ ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తమకు ఉద్యాగాలు కల్పిస్తారని మా కుటంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటారని ఆశాభావం తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కొందుకూరి రాజుఆకుల నరేష్ ,కొంకటి రాజేశ్వరి, శారద , కిషన్ హరీష్ రాజేందర్ పాల్గొన్నారు.



